

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 3 డిసెంబర్ 2024 17 పేజీలు


## జిల్లా పెద్దాసుపత్రిలో పేదలకు నాణ్యమైన వైద్యం




సూర్య పెద్దపల్లి ప్రతినిధి

- భారీగా పెరిగిన ఔట్ పేషెంట్ సేవలు
- గత నెలలో మాతా శిశు ఆసుపత్రిలో 210 ప్రసవాలు
- నిత్యం కలెక్టర్ తనిఖీలతో ప్రజల్లో పెరిగిన నమ్మకం 2లో




## ప్రైవేటు, ప్రభుత్వ సమన్వయంతో విద్యార్థులకు కోచింగ్

### - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

సూర్య కరీంనగర్ ప్రతినిధి

ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల సమన్వయంతో విద్యార్థులకు పలు పోటీ పరీక్షలకు కోచింగ్ ఇవ్వనున్నట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వ పాఠశాలల యజమానులతో ఒప్పందం కుదుర్చుకున్నారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల యాజమానులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు వివిధ రంగాల్లో రాణించేందుకు గాను ప్రైవేటు పాఠశాల (మిగతా 2లో)




## కొయ్య కాళ్లు కాల్చడంతో పెరుగుతున్న కాలుష్యం

### - తేమ ఆవిరై దిగుబడికి నష్టం

సూర్య, హుజురాబాద్

వర్షాకాలం వరి పంట కోతలు పూర్తికాగా రైతులు యాసంగి పంటకు సిద్ధమవుతున్నారు. ఈ తరుణంలోనే వరి కోతలు పూర్తయిన పొలాల్లో మిగిలిన గడ్డి వరి కొయ్యలను కలియదున్నడం చేయక చాలా మంది రైతులు వాటిని కాల్చివేస్తూ వాయు కాలుష్యానికి దోహదపడుతున్నారు. ఈ కారణంగా పొలంలో కీటకాలు, వ్యాధికారక సూక్ష్మజీవులు నశిస్తాయని రైతుల ఉద్దేశం. దీంతో హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని పలు గ్రామాల్లో (మిగతా 2లో)





## రాజన్న ఆలయంలో భక్తుల కిటకిట

సూర్య వేములవాడ 2లో





## ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దు

2లో

సూర్య రాజన్న సిరిసిల్ల.

-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

- ప్రజల నుంచి 86 దరఖాస్తులు స్వీకరణ



# జిల్లా పెద్దాసుపత్రిలో పేదలకు నాణ్యమైన వైద్యం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**





పెద్దపల్లి జిల్లా పెద్దసుపత్రి లో పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం కోసం వెళ్లాలంటే భయపడే పరిస్థితి నుండి నేడు ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తున్న నాణ్యమైన వైద్య సేవలను పొందడానికి రోగులు జిల్లా ఆసుపత్రికి క్యూ కడుతున్నారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి గర్భిణీలు ఇక్కడి మాతా శిశు ఆరోగ్య ఆసుపత్రి లో చేరి పండంటి బిడ్డలకు జన్మనిస్తూ సురక్షితమైన కాన్పులకు ప్రసిద్ధి గా పేరొందుతుంది. కేవలం ఒక నవంబర్ నెలలోనే ఇక్కడి వైద్యులు 210 సురక్షితమైన ప్రసవాలు విజయవంతంగా చేశారు. డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వైద్య సేవలు అందిస్తున్నారు. గత నెలలో 10539 మంది అవుట్ పేషెంట్లు,1289 మంది ఇన్ పేషెంట్లు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు పొందారంటే ప్రజల్లో ప్రభుత్వ ఆసుపత్రిలో అందించే నాణ్యమైన వైద్య సేవలను పొందాలని ఆసక్తి పెరిగినట్టు కనిపిస్తుంది. గత నెల 22న జిల్లా ఆసుపత్రిలో కంటి శాస్త్ర చికిత్సలు ప్రారంభించగా నేటి వరకు 18 మందికి కంటి శస్త్ర చికిత్సలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రి వైద్యులను, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఆసుపత్రిలో ఆర్థోపెడిక్ విభాగం, కంటి శాస్త్ర చికిత్స విభాగం, గైనకాలజిస్టులు, జనరల్ సర్జన్, ఈ.ఎన్.టి, డెంటల్ విభాగంలో డాక్టర్లు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు.పెద్దపల్లి జిల్లా కలెక్టర్ గా కోయ శ్రీ హర్ష బాధ్యతలు తీసుకున్నప్పటి నుండి ప్రభుత్వ ఆసుపత్రులలో నిత్యం తనిఖీలు చేస్తూ రోగులకు అందించే వైద్య సేవలు గురించి ఆరా తీస్తూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకున్నారు. కలెక్టర్ చేస్తున్న నిత్య తనిఖీలు.. ప్రజల్లో ప్రభుత్వ ఆసుపత్రి పై మరింత నమ్మకం పెరిగేలా చేసింది. ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్యులు సిబ్బంది మర్యాదగా ప్రవర్తించి మెరుగైన వైద్య సేవలు అందిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తున్నారు. పేదల ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా ప్రభుత్వ ఆసుపత్రులలో అందించే మెరుగైన వైద్య సేవలను రోగులు వినియోగించుకోవాలని కలెక్టర్ అన్నారు.

# కొయ్య కాళ్లు కాల్చడంతో పెరుగుతున్న కాలుష్యం

(మొదటి పేజి తరువాయి)

రైతులు తమ వ్యవసాయ క్షేత్రంలోని వరికోయకాళ్లను కాలుస్తున్నారు. వ్యవసాయ అధికారులు వరికొయ్యలను కాల్చవద్దని ప్రచారం చేస్తున్నప్పటికీ వారి మాటలను పెడచెవిన పెట్టి వరి కొయ్యలను కాలుస్తూనే ఉన్నారు. వరి కొయ్యలను కాల్చడం వల్ల పర్యావరణ కాలుష్యం ఏర్పాటంమే కాకుండా భూసారాన్ని వృద్ధి చేసేందుకు ఉపయోగపడే పదార్థాలు నశించిపోతాయి. వ్యవసాయ అధికారులు వరి కొయ్యలను కాల్చకూడదని ఎన్నిసార్లు గ్రామాల్లో తిరిగి ప్రచారం చేస్తున్నప్పటికి కొంత మంది రైతులు మాత్రం వాటిని కాలుస్తూ పరోక్షంగా పర్యావరణానికి నష్టం కలిగిస్తున్నారు. రైతులు వాటిని కాల్చకుండా భూమిలోనే కలియ దున్నితే మంచి ఫలితాలు పొందవచ్చని హుజురాబాద్ వ్యవసాయ సంచాలకులు గుండా సునిత తెలిపారు.

**కాల్చడం వల్ల నష్టాలు....**

వరి పంటలకు అవసరమైన నైట్రోజన్, ఫాస్ఫరస్, పొటాషియం పోషకాలు కాల్చడం వల్ల ఆవిరైపోతాయి. భవిష్యత్తులో కూడా మంటల్లో తగలపడకుండా ఉన్న అవశేషాలు కీటకాల వ్యాధులకు నివాసాలుగా మారుతాయి. మట్టిలో ఉండే సూక్ష్మజీవాలు దెబ్బతిని భూమి సమతుల్యం దెబ్బతింటుంది. ఇంతే కాకుండా నీటి నిలువ సామర్థ్యం కూడా తగ్గుతుంది. భూమి వేడెక్కడానికి ప్రధాన కారణమైన కార్బన్ డయాక్సైడ్ సాంద్రత తగ్గించాలన్న, నేలలోని కర్బన శాతం పెరగాలన్న వ్యవసాయ వర్గాలను తిరిగి నేలకే చేర్చడం ఉత్తమమైన పద్ధతి.

**కలియ దున్నడం వల్ల లాభాలు....**

వరిగడ్డి పెరిగేందుకు నత్రజని, భాస్వరం, పొటాష్, సూక్ష్మ పోషకాలకు మెలవుతుంది. కొయ్యలను నేలలో కలపడం ద్వారా సేంద్రీయ పదార్థాలుగా మారి భూసారం పెంచుతుంది. వరి కోసిన వెంటనే మిగిలిన తేమను ఉపయోగించుకొని దున్నడం వల్ల వారి అవశేషాలు మట్టిలో కప్పబడి కుళ్లే ప్రక్రియ ప్రారంభమవుతుంది. వీటివల్ల నేలలో పగుళ్లు రావడం తగ్గుతుంది. వర్షపు నీరు నేలలో ఇంకి నేల కోతను అరికట్టవచ్చు, దిగుబడి సైతం పెరుగుతుంది.

**అధికారులసూచనలు పాటించాలి...**

**ఏడిఏ గుండా సునీత....**



వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ భూసారాన్ని పెంచడానికి కొయ్యకాళ్లను కాల్చరాదని, వాయు కాలుష్యం తగ్గించడానికి రైతులు కొయ్య కాళ్ళను కాల్చరాదని హుజురాబాద్ ఏడిఏ జి. సునీత అన్నారు.

# ప్రైవేటు, ప్రభుత్వ సమన్వయంతో విద్యార్థులకు కోచింగ్

(మొదటి పేజి తరువాయి)

యజమానులు చేయూతనివ్వాలని వారిని గతంలో కోరడం జరిగిందని తెలిపారు. ఇందుకు పలు ప్రైవేట్ సంస్థల యజమానులు ముందుకు వచ్చి ప్రభుత్వంతో పలు ఒప్పందాలు కుదుర్చుకోవడం అభినందనీయమని అన్నారు. ఇందులో భాగంగా పారమిత విద్యాసంస్థల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు టెట్ ఎడ్ కోచింగ్ ఇప్పటికే ప్రారంభమైందని తెలిపారు. అల్ఫోర్స్, సెయింట్ జార్జ్, వివేకానంద, సాధన, నందిని వంటి విద్యాసంస్థలు ఐఐటి, ఒలంపియాడ్, బాస్కెట్ బాల్, మోరల్ ఎడ్యుకేషన్ టిఎస్ఆర్ జె సి వంటి వివిధ పోటీలకు ప్రభుత్వ విద్యార్థులకు ఉచితంగా కోచింగ్ ఇచ్చేందుకు ముందుకు వచ్చాయని తెలిపారు. ఎం. ఓ.యు ప్రకారం వారికి శిక్షణ ప్రారంభమవుతుందని తెలిపారు.జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల సమన్వయంతో విద్యార్థులను వివిధ రంగాల్లో ముందుకు తీసుకెళతామని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఒక మంచి మార్గాన్ని చూపాలని సూచించారు. ఏ పాఠశాలలో చదివినా పిల్లలంతా ఒకటేనని, వారి మధ్య ఐక్యతను పెంపొందించాలని అన్నారు. ఈ సందర్భంగా గన్నేరువరం మండలంలోని జంగపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు టెడ్ ఎడ్ కోచింగ్ అందించేందుకు అనుమతి రావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులను కలెక్టర్ అభినందించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ప్రైవేటు పాఠశాలల చైర్మన్లు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దు

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

ప్రజావాణికి వచ్చే అర్జీల పరిష్కారంలో జాప్యం చేయవద్దని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పష్టం చేశారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఆయా శాఖలకు వస్తున్న అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. రెవెన్యూ శాఖకు 34, ఉపాధి కల్పన శాఖకు 3, ఎంపీడీవో తంగళ్ళపల్లికి 8, ఎంపీడీవో ముస్తాబాద్ కు 3, ఎంపీడీవోఎల్లారెడ్డిపేట కు 1, ఎంపీడీవో కోనరావుపేటకు 2, ఎంపీడీవో బోయినపల్లికి 2, సిరిసిల్ల మున్సిపల్ కు 10, డీఎం అండ్ హెచ్ ఓ 5, ఎస్డిసీకి 3, విద్యాశాఖకు 2, డీఆర్డీఓ, డీడబ్ల్యూఓ, మార్కెటింగ్, టౌన్ ప్లానింగ్, ఎస్పీ ఆఫీస్, మైన్స్, పౌర సరఫరాల శాఖ, ఆర్ అండ్ బీ, ఎంబీ ఇంట్రా, సెస్, డీఎస్ సీడీఓ, కార్మిక శాఖ, జిల్లా దవాఖాన సిరిసిల్ల కార్యాలయాల కు ఒకటి చొప్పున వచ్చాయి. ఈ సమావేశంలో ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వడ్రంగి కళాకారుడి నైపుణ్యం భేష్...

## - మహనీయుల చిత్రాలు చిక్కడం లో దిట్ట..

**సూర్య గంభీరావుపేట**

**వృత్తిరీత్యా వడ్రంగి కళాకారుడు.తన కళా నైపుణ్యంతో అందరి దృష్టి తన వైపు తిప్పుకున్నాడు. పుచ్చకాయపై ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటం చెక్కి వార్తల్లో నిలిచాడు. వడ్రంగి కళాకారుడి నైపుణ్యం పై సూర్య అందిస్తున్న ప్రత్యేక కథనం...**





గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన చేపూరి సంతోష్ చారి వృత్తి రీత్యా వడ్రంగి పనులు చేస్తూ తనకున్న కళా నైపుణ్యంతో తీరిక సమయాల్లో మహనీయుల చిత్రాలు చెక్కుతూ అబ్బుర పరుస్తున్నాడు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ టేకు కర్రపై చెక్కి అబ్బురపర్చాడు. గతంలో తొలి తెలంగాణ ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు చిత్రాన్ని టేకు కర్రపై



చెక్కి వైరల్ అయ్యాడు.

కెసిఆర్ చిత్రాన్ని కేటీఆర్‌కు అందజేసి ప్రశంసలు పొందాడు. ఇటీవల ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా పుచ్చకాయపై అయన చిత్రం చెక్కి తన కళా నైపుణ్యాన్ని చాటుకున్నాడు.

**- వెరైటీగా తయారు చేయాలన్నదే ఆలోచన...**

అందరిలా కాకుండా నా కళా నైపుణ్యంతో మెదడుకు పదును పెట్టి వెరైటీగా తయారు చేయాలన్నదే నా లక్ష్యం. వృత్తి రీత్యా వడ్రంగ కళాకారుడినైన నేను వడ్రంగి పని చేస్తూనే తీరిక సమయాల్లో కనుమరుగవుతున్న రైతు నాగలి ఎద్దుల బండి మహనీయులు రాజకీయ నాయకుల చిత్రాలు చేక్కడం అలవాటుగా మారింది.

**చేపూరి సంతోష్ చారి**

# రాజన్న ఆలయంలో భక్తుల కిటకిట

**సూర్య వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం సోమవారం భక్తులతో కిటకిటలాడింది వేకువజామునే భక్తులు ఆలయానికి చేరుకొని, ధర్మగుండ పుష్కరిలో పుణ్యస్నాల ఆచరించి, స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడెమొక్కులను చెల్లించుకున్నారు. అనంతరం స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు పర్యవేక్షణ చేపట్టారు.

# విజయోత్సవ సభకు వేలాది గా తరలి రావాలి

## -ప్రభుత్వ సంక్షేమ పథకాలే నినాదం - చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం

**సూర్య గంగాధర**

గ్రామస్థాయి నుండి ప్రతీ కార్యకర్తతో పాటు ప్రతి ఒక్కరు బాధ్యతతో తరలివచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మండలం మధుర నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సన్నాహక సమావేశం మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఏడాదికాలం పూర్తి చేసుకున్న సందర్భంగా పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో ఈ నెల 4న నిర్వహిస్తున్న విజయోత్సవ సభను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలంగాణ రేవంత్ రెడ్డి హాజరవుతున్నట్టు తెలిపారు.చొప్పదండి నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో నుండి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చి విజయోత్సవ సభను విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలే నినాదంగా విజయవంతం చేయడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
మంగళవారం 3 డిసెంబర్ 2024 

# మహిళలకు విద్యార్థులకు షీటీంతో భరోసా

**- మౌనం వీడి ధైర్యంగా ఫిర్యాదు చేయండి - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**
**- జిల్లాలోని 58 హాట్ స్పాట్ లలో నిరంతరం నిఘా**
**- ఈ సంవత్సరం 108 మంది ఈవెటీజర్స్ పై చర్యలు**
**- మహిళలను వేధిస్తున్న వారిపై 44 కేసులు, 60 పిట్టి కేసులు నమోదు**
**- మహిళల పని చేసే ప్రదేశాలలో, విద్యాసంస్థల వద్ద 410 అవగాహన అవగాహన కార్యక్రమాలు**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో మహిళలకు, విద్యార్థులకు షీ టీమ్స్ ద్వారా భద్రతా, భరోసా కల్పిస్తున్నామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ వెల్లడించారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందాలు విద్యాసంస్థలు, మహిళల పని ప్రదేశాలలో ఈ సంవత్సరం ఇప్పటివరకు 410 అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్, ఇవిటీజింగ్,పోక్సో, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ తోపాటు సైబర్ నేరాలు,నూతన మహిళా రక్షణ చట్టాలపై షీ టీం బృందాలు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. గత సంవత్సర కాలంలో మహిళలను, విద్యార్థినులను, వేధిస్తున్న వారిని అదుపులోకి తీసుకొని 44 కేసులు నమోదు చేయడం జరిగిందని,60 మందిపై పెట్టి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. 110 మంది ఆకతాయిలకు తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించి మహిళలకు, బాలికలకు భద్రత, భరోసా కల్పించడం జరిగిందన్నారు. నూతన చట్టాలలో మహిళలపై నేరాలకు కఠిన శిక్షలు అమలు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. మహిళలు, బాలికల రక్షణ కోసం జిల్లాలో ఏర్పాటు చేసిన షీటీమ్స్ ఫిర్యాదు వచ్చిన తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని ఆకతాయిలను అదుపులోకి తీసుకోవడం ద్వారా బాలబాలికల, విద్యార్థిని,విద్యార్థులకు రక్షణగా నిలుస్తూ సేవలు అందిస్తున్నాయని తెలిపారు.జిల్లాలో గుర్తించిన 58 హాట్స్పాట్ వద్ద నిరంతరం నిఘా ఉంచి మహిళలపై నేరాల అదుపుకు కృషి చేస్తున్నామని ఆయన వెల్లడించారు. విద్యాసంస్థలల్లోఎవరైనా వేధించినా,రోడ్డుపై వెళ్లేటప్పుడు, పని చేసే ప్రదేశాల్లో అవహేలనగా మాట్లాడినా, ఉద్దేశపూర్వకంగా వెంబడించినా వెంటనే డయల్ 100 కు గాని, జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 కు గాని పిర్యాదు చేస్తే తక్షణ చర్యలు తీసుకుంటామని ఎస్పీ హామీ ఇచ్చారు. జిల్లాలో పాఠశాలలు, కలశాలల వద్ద ఆకతాయిలు బైక్‌లపై ట్రిబుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ విద్యార్థినులను ఇబ్బందులు గురి చేస్తున్నారని వచ్చిన పిర్యాదుల మేరకు సిరిసిల్ల, వేములవాడ పట్టణాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 30 మంది ఆకతయాలను అదుపులోకి తీసుకొని వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించినట్లు ఎస్పీ తన ప్రకటనలో పేర్కొన్నారు.



# నేతన్నలు యార్న్ డిపో సద్వినియోగం చేసుకోవాలి

**- టెస్కో జిఎం అశోక్ రావు**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

సిరిసిల్ల ప్రాంతంలోని నేత కార్మికులు, ఆసాములు ప్రభుత్వం ఏర్పాటు చేసిన యార్న్ డిపోను సద్వినియోగం చేసుకోవాలని టెస్కో జీఎం అశోక్ రావు కోరారు. సోమవారం సిరిసిల్లలో మ్యాక్స్ సంఘాల సభ్యులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అశోకరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్లకు అవసరమైన నూలు కోసం యార్న్ డిపోను సంప్రదించాలన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన యార్న్ డిపో అందించే సేవలపై ఆయన ఆసాములకు వివరించారు. యార్న్ డిపో విధి విధానాలు,మార్గదర్శకాలపై నేత కార్మికులకు ఆసాములకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ ఆర్డర్లకు అవసరమైన నూలును 80 శాతం క్రెడిట్ పై యార్న్ డిపో ద్వారా పొందవచ్చని,బట్టను టెస్కోకు అప్పగించిన తర్వాత యార్న్ ఖరీదు మినహాయించుకొని మిగతా డబ్బులను మ్యాక్స్ సంఘాల అధ్యక్షులకు అందజేస్తామని అశోక్ రావు వివరించారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు సాగర్ తో పాటు టెస్కో ఓఎస్డిలు హిమజ్ కుమార్, శ్రీనివాస్,సామల శంకరయ్య చేనేత జౌళి శాఖ అధికారులు మ్యాక్స్ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.



**- 40 శాతం డిస్కౌంట్ తో చేనేత వస్త్రాలు**

తెలంగాణ ప్రభుత్వ ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా 40 శాతం డిస్కౌంట్‌తో చేనేత వస్త్రాలు అమ్మకాలు జరపనున్నట్లు టెస్కో జిఎం అశోక్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటుచేసిన ప్రత్యేక విక్రయాశాలలో అన్ని రకాల చేనేత వస్త్రాలపై ఈ డిస్కౌంట్ అందుబాటులో ఉంటుందన్నారు. ఈ నెల ఒకటవ తేదీ నుండి 9వ తేదీ వరకు 9 రోజులపాటు ఈ విక్రయాశాలలో టెస్కో ఆధ్వర్యంలో అన్ని రకాల వస్త్రాలపై 40 శాతం డిస్కౌంట్ లభిస్తుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## పాఠశాలకు టేబుల్ ఫ్యాన్ వితరణ చేసిన డాక్టర్ కౌడగాని వెంకటేష్

**సూర్య బోయినపల్లి**



బోయినిపల్లి మండలం రత్నంపేట పాఠశాలకు టేబుల్ ఫ్యాన్ కావాలని స్కూల్ హెడ్ మాస్టర్ సంపత్ తెలుపగా పాఠశాలకు టేబుల్ ఫ్యాన్ వితరణ చేసిన కౌడగాని వెంకటేష్. ఈ సందర్భంగా కౌడగాని వెంకటేష్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి అవసరమైన ఏర్పాట్లు చేస్తామని అలాగే 26 మంది ఉన్న విద్యార్థుల సంఖ్యను వచ్చే సంవత్సరం 100 మందికి పైగా పెంచుతామని హామీ ఇచ్చారు. ఇప్పటికే పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కింద టాయిలెట్ల నిర్మాణం, పిల్లలకు వంటగది, త్రాగు నీరు, ఎలక్ట్రికల్ వర్క్స్,నూతన షెడ్ యేర్పాటు చేశామని గుర్తు చేశారు. అలాగే భవిష్యత్తులో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంని గ్రామానికి తీసుకు వచ్చి గ్రామానికి కావాల్సిన నూతన గ్రామ పంచాయతీ ఆఫీసు, మహిళ భవనం, కమ్యూనిటీ హాల్, క్రీడ ప్రాంగణం & ఓపెన్ జిమ్ ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## ఆధార్ నమోదు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**- ఎంఈఓ తుమ్మ శ్రీనివాస్**

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలోని ఆధార్ నమోదు సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎం ఈ ఓ తుమ్మ శ్రీనివాస్ అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవరణంలో సోమవారం ఆధార్ సెంటర్ ఎం ఈ ఓ తుమ్మ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సి చైర్మన్ రాములు నాయక్, సెస్ డైరెక్టర్ మల్లేశం, మాజి సర్పంచ్ దినకర్, మాజి ఎంపిటిసి అరుణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్, డైరెక్టర్ శ్రీనువాస్, నాయకులు లింబయ్య, శేఖర్ ఉన్నారు.

## ఘనంగా ప్రజాపాలన ఆరోగ్య ఉత్సవాలు

**- రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మైత్రి ట్రాన్స్ క్లినిక్ వర్చువల్ విధానంలో ప్రారంభం**
**- మెడికల్ కాలేజి నుండి హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



ప్రజాపాలన – ప్రజా విజయోత్సవాల్లో భాగంగా సోమవారం రాజన్న సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఆరోగ్య ఉత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ తోపాటు ఆయా జిల్లాల్లో నర్సింగ్ కళాశాలలు, మైత్రి ట్రాన్స్ క్లినిక్ లను వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, డీ.ఎం.హెచ్.ఓ డాక్టర్ వసంత రావు, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, డీ.సీ.హెచ్.ఎస్ పెంచలయ్య, జీజీహెచ్ వైద్యులు సంతోష్ కుమార్,డాక్టర్లు హాజరయ్యారు.వర్చువల్ పద్ధతిలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను, మైత్రి ట్రాన్స్ క్లినిక్ ను మంత్రులతో కలిసి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించగా, స్థానికంగా జ్యోతి ప్రజ్వలన చేసి కలెక్టర్ ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా దవాఖానలో మైత్రి ట్రాన్స్ క్లినిక్ ను ఏర్పాటు చేశారు. దవాఖానలోని మొదటి అంతస్తులోని 116 రూం నెంబర్‌లో ముగ్గురు వైద్యులతో క్లినిక్ సిద్ధం చేశారు. ఈ క్లినిక్ ప్రత్యేకంగా ట్రాన్స్ జెండర్లకు సేవలందిస్తుంది. ఈ కార్యక్రమంలో వైద్యారోగ్య శాఖ అధికారులు, వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల నివారణ మనందరి బాధ్యత

**- గోరంటాలలో అవగాహన సదస్సు**
**- డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఎస్ అంజలి**

**సూర్య గంభీరావుపేట**



అడవులలో అగ్ని ప్రమాదాల నివారణ మనందరి బాధ్యతని, అడవులు పెంచుతున్న ప్లాంటేషన్లు మానవ నిర్లక్ష్యంతో మంటలు చెలరేగితే పర్యావరణానికి ఎంతో నష్టం వాటిల్లుతుందని డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఎస్ అంజలి పేర్కొన్నారు. గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామంలో అటవీశాఖ అధికారులతో కలిసి గ్రామస్తులకు అగ్ని ప్రమాదాల నివారణకై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వేసవిలో అటవీ ప్రాంతం మీదుగా వెళ్లే వారిలో కొందరు బీడీలు సిగరెట్ తాగి నిర్లక్ష్యంగా పడేయడం వల్ల అడవికి నిప్పు అంటుకుని ప్రమాదాలు జరుగుతున్నాయని అడవులు అగ్నికి ఆహుతవుతే పర్యావరణానికి విఘాతం కలుగుతుందన్నారు. దీంతో మానవాళి మనుగడతో పాటు ఇతర జీవరాశులకు నష్టం కలుగుతుందన్నారు. చెట్లు సమృద్ధిగా పెరిగితే వర్షాలు బాగా కురుస్తాయని కాలుష్యం తగ్గుతుందని అన్నారు. ప్లాంటేషన్లో అగ్ని ప్రమాదాల నివారణకు సహకరించాలని సూచించారు. మంటలు అంటుకుంటే అటవీ అధికారులకు సమాచారం ఇచ్చి ఆర్పి వేసేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీట్ అధికారి రమేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇన్చార్జ్ ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన అబ్దుల్ వాజిద్

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల మండల పరిషత్ కార్యాలయంలో నూతనంగా ఇంచార్జ్ ఎంపీడీవోగా పదవి బాధ్యతలు చేపట్టిన అబ్దుల్ వాజిద్ మండల పంచాయతీ అధికారిగా సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. వారికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.పి. ఓ శ్రీహరి, సాంకేతిక సహాయకులు గంగాధర్, అనిత, కంప్యూటర్ ఆపరేటర్ హరీష్ భాబు, క్షేత్ర సహాయకులు రాజు, దేవేందర్, ఆఫీస్ భాయ్ సుధాకర్ పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
జగిత్యాల
మంగళవారం 3 డిసెంబర్ 2024


# యువ వికాస్ బహిరంగ సభను విజయవంతం చేయండి

**- మొదటి సంవత్సరంలోనే 50 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు**
**- 72 వేల మంది రైతులకు రుణమాఫీ**
**- సంవత్సర కాలంలో ప్రజలకు అందిన సంక్షేమ ఫలాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగం**
**- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య ధర్మపురి**

ఈ నెల 4న పెద్దపల్లిలో జరుగు యువ వికాస్ బహిరంగ సభలో నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరారు. సోమవారం నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు ఒక సంవత్సర కాలంలో చేసిన అభివృద్ధి, ప్రజలకు అందిన సంక్షేమ ఫలాలపై పెద్దపల్లిలో జరగబోయే యువ వికాస్ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడటం జరుగుతుందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి మొదటి సంవత్సరములోనే 50 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలను ఇవ్వడం జరిగిందని తెలిపారు. అలాగే 2 లక్షల లోపు ఉన్న రుణాలను కూడా మాఫీ చేయడం జరిగిందన్నారు.రైతు రుణమాఫీ కింద మొత్తంగా సుమారు 20 వేల కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేయడం జరిగిందని, చివరి రైతు వరకు రుణమాఫీని చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.గత ప్రభుత్వ పాలకులు రైతుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించలేదని, రైతులే నేరుగా మిల్లర్లతో మాట్లాడుకొని వడ్లను అమ్ముకునే పరిస్థితి ఉండేదన్నారు. గత ప్రభుత్వంలో మిల్లర్ల దోపిడీని తట్టుకోలేక రైతు వచ్చి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు వడ్లు పోసి నిరసన తెలిపిన సంఘటనను గుర్తు చేశారు. కొప్పుల ఈశ్వర్ మంత్రిగా వ్యవహరించినప్పటికి వరి



ధాన్యం కొనుగోలు పైన కనీసం ఒక రివ్యూ మీటింగ్ గాని సెంటర్ వద్దకు వెళ్లి చూసింది గానీ లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎక్కడైనా రైతులు వచ్చి వడ్ల కొనుగోలు విషయంలో ఇబ్బంది ఉందని పత్రిక ముఖంగా వివరించిన దాఖలాలు లేవన్నారు. ప్రతి సెంటర్ వద్ద ఒక స్పెషల్ ఆఫీసర్ ను నియమించి వడ్లను కొనుగోలు చేయించడం జరిగిందని తెలిపారు. అది రైతులపై సిఎం రేవంత్ రెడ్డికి ఉన్న నిబద్ధతగా పేర్కొన్నారు. జిల్లాకు సంబంధించి 72 వేల మంది రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందని, ఇతర సాంకేతిక కారణాల వల్ల సుమారు 19 వేల మందికి రుణమాఫీ జరగలేదని, వారికి కూడా రుణమాఫీ జరుగుతుందని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. అర్హత కలిగిన ఆఖరి రైతు వరకు ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందని హామీ ఇచ్చారు.అప్పుల కుప్పగా రాష్ట్రాన్ని మార్చి మా చేతిలో పెట్టారు, అయినప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. గత ప్రభుత్వంలా కాకుండా మన ప్రభుత్వంలో ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటవ తేదీన జీతాలు అందుతున్నాయని అన్నారు. ప్రజా విజయోత్సవ కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 7 వ తేదిన నంది చౌరస్తా వద్ద సభను ఏర్పాటు చేసి ప్రభుత్వ ఫలాలను ప్రజలకు వివరిస్తామని తెలిపారు. గత ప్రభుత్వ హయంలో పునః ప్రారంభానికి సాధ్యం కాదని పక్కకు పెట్టిన నైట్ కాలేజీని తిరిగి ప్రారంభించామని, శేగ్యాం భూ నిర్వాసితులకు నష్ట పరిహారంగా 18 కోట్లు అందించాన్నారు. సంక్షేమ శాఖకు మంత్రిగా వ్యవహించిప్పటికి కొప్పుల ఈశ్వర్ గురుకుల పాఠశాలకు పక్క భవనాలు నిర్మించలేని పరిస్థితి గత ప్రభుత్వంలో ఉంటే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ ను మన నియోజకవర్గానికి మంజూరు చేయించి దాని నిర్మాణానికి 25 ఎకరాల స్థలాన్ని కూడా సేకరించడం జరిగిందని తెలిపారు.లిఫ్టుల నిర్వహణ బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలని ఉత్తం కుమార్ రెడ్డిని కలిసి విన్నవించడం జరిగిందని తెలిపారు. నవోదయ కలశాలను నియోజక వర్గంలో ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ద్వారా కేంద్రానికి వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందని అన్నారు. ఇథనాల్ ఫ్యాక్టరీకి సంబంధించిన స్థలంలో ఒక 50 పడకలతో ఆసుపత్రి నిర్మాణం చేయాలనీ కూడా ప్రభుత్వానికి విన్నవించామని తెలిపారు. ధర్మపురి నియోజకవర్గానికి సుమారు 20 కోట్ల రూపాయలను ఎన్ఆర్ఈజీఎస్ గ్రాంట్ ద్వారా, సిఆర్ఆర్ గ్రాంట్ నుండి సుమారు 15 కోట్లకు పైగా రూపాయలను, టిఎఫ్ఐడి సి నిధుల ద్వారా మున్సిపాలిటీకి 15 కోట్ల రూపాయలను మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనబట్ల దినేష్, ఉపాధ్యక్షులు వేముల రాజేష్, పట్టణ అధ్యక్షులు చీపిరిశెట్టి రాజేష్, నాయకులు కుంట సుధాకర్, సీపతి సత్యనారాయణ, అయ్యోరి మహేష్, ఒడ్డేటి రాజయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు ప్రజాపాలన విజయోత్సవాలు

**- ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయండి**
**- కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




రాష్ట్ర ప్రభుత్వ ప్రజాపాలన విజయోత్సవ సాంస్కృతిక కార్యక్రమాలు మంగళవారం ఘనంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ బి.సత్య ప్రసాద్ తెలిపారు. జగిత్యాల పట్టణంలోని ఎస్వీఎల్ఆర్ గార్డెన్‌లో మంగళవారం సాయంత్రం ఆరు గంటలకు సంగీత నాటక అకాడమీ చైర్ పర్సన్ అలేఖ్య పుంజల కళా బృందంచే జయ జయహే ప్రజాపాలన పేరుతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, జిల్లాలోని ప్రజాప్రతినిధులను ఆహ్వానించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ పథకాలు, సాధించిన విజయాలను వివిధ కళారూపాల్లో ప్రదర్శిస్తారని వివరించారు. అధిక సంఖ్యలో నగర ప్రజలు, ఉద్యోగులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

## మధ్యాహ్న భోజనం ఏజెన్సీతో సమీక్ష సమావేశం

**సూర్య-కోరుట్ల**



కోరుట్ల పట్టణం, మండలంలోని ప్రాథమిక, ప్రాథమికొన్నత, ఉన్నత, మోడల్ స్కూల్ మధ్యాహ్న భోజన ఏజెన్సీ సభ్యులకు మండల విద్య వనరుల కేంద్రం(MRC)కోరుట్ల నందు మధ్యాహ్న భోజనం పై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి, మండల అభివృద్ధి అధికారి రామక్రిష్ణ మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విధిగా మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం ను విద్యార్థులకు అందించాలని, వంట పాత్రలను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని,నీటినిల్వలు ఉండ కుండా చూడాలని, త్రాగునిటీ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేవిధంగా చూడాలని ఏజెన్సీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సి.ఆర్.పిలు, సి.సి.ఓలు పాల్గొన్నారు.

## నేడు పూడూరు రైతు వేదిక లో రైతు నేస్తం

**- ప్రతి ఒక్కరైతు పాల్గొనాలి ఎంఎవో జ్యోతి**

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల వ్యవసాయ అధికారిణి పర్లపల్లి జ్యోతి సూర్య పత్రికతో సోమవారం ప్రత్యేకంగా మాట్లాడారు ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ ప్రతి మంగళ వారం నిర్వహించే రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ పూడూరు రైతు వేదిక లో జరుగుతుంది.నేడు యాసంగి వరి నారు మడి పద్ధతుల గురించి వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు వివరిస్తారు. రెట్కతులు నేరుగా వ్యవసాయ శాస్త్రవేత్తలతొ మాట్లాడి తమకు ఉన్న సందేహాలను గురించి మాట్లాడి తెలుసుకునే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం రైతుల కోసం నిర్వహిస్తున్న రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ పూడూరు రైతు వేదికలొ ఉదయం పది (10) గంటలకు జరుగుతుంది ఈ కార్యక్రమంలో కొడిమ్యాల మండలంలోని అన్ని గ్రామాల రైతులు ప్రతి ఒక్కరు పాల్గొని నూతన వ్యవసాయ విధానాల గురించి తెలుసుకొని పంట సాగు సరిగ చేసుకొని అధిక దిగుబడులు పొందాలని కొడిమ్యాల మండల వ్యవసాయ అధికారిణి పర్లపల్లి జ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో లు గ్రీష్మ, శ్రీలత, రాజేష్, పాల్గొన్నారు.

## ఆర్ఎంపి, పిఎంపి కార్య వర్గం ప్రమాణ స్వీకారం

**సూర్య-కోరుట్ల**




పట్టణముతో పాటు మండల ఆర్.ఎం.పి, పి.ఎం.పిల సమావేశం పట్టణంలోనీ ఇష్ట హొటల్లో సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సంద శ్రీపతి, ఉపాధ్యక్షులుగా ఎండి సిద్ది ఆలీ, క్యాషియర్ గా సాంబారు అశోక్, సహాయ కార్యదర్శిగా, గౌరవ అధ్యక్షులుగా అబ్దుల్లా, గౌరవ సలహాదారులుగా ఆడేపు వెంకటేష్, ముఖ్య సలహాదారులుగా ఆకుల స్వామి, కొండ బత్తిని సత్యం, జిందము రమేష్, పసికంటి రామ్మోహన్, అంజద్‌లను ఎన్నుకున్నారు, నూతనంగా ఎన్నికైన వీరి చేత కార్యవర్గ సభ్యులు సంఘ సభ్యులు ప్రమాణ స్వీకారం చేయించారు.

## మున్నూరు కాపు సంఘం ఆద్వర్యంలో కూన గోవర్ధన్‌కు సన్మానం

**సూర్య మెట్‌పల్లి**



మున్నూరు కాపు (రామ్‌నగర్) సంఘం ఆద్వర్యం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన కూన గోవర్ధన్‌ను ఘనంగా సన్మానించారు. సోమవారం పట్టణంలోని క్లబ్ లో నిర్వహించిన సంఘ సమావేశం లో మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, టీపీసీసీ డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజీత్ రావులను పూలమాలలు ,శాలువా తో సన్మానించారు. మున్నూరు కాపు అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని కూన గోవర్ధన్ తెలిపారు. ఈ కార్యక్రమం లో తదితరులు పాల్గొన్నారు సంఘం అద్యక్షుడు మాసుల ప్రవీణ్, బొడ్ల రాజేష్, బెజ్జంకీ నవీన్, కృష్ణ బాబు, ఒడ్యటి వేణు గోపాల్, సంగు సంజీవ్, దోమకొండ రమేష్, ఆగ సురేష్, చౌడరాపు సంజీవ్ పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన అధికారులు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల రూరల్ మండలం గోపాల్రావు పేట గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం మద్యాహ్న భోజనంని మండల ఐకేపీ ఎపియం వి.గంగాధర్ పరిశీలించడం జరిగింది. భోజనం నాణ్యత ప్రమాణాలు, రోజు వారీ మెను, స్టాక్ రిజిస్టర్ తదితర అంశాలను పరిశీలించి,భోజన నాణ్యత గుర్చి విద్యార్థులను అడిగి తెలుసుకోవడం జరిగింది.ఇంచార్జి హెడ్ మాస్టర్ సత్యనారాయణ, సీనియర్ ఉపాధ్యాయులు ఆర్.వెంకటేష్ వారితో ఉన్నారు.

## మధ్యాహ్న భోజన పథకం అమలుపై అవగాహన కార్యక్రమం

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం తాసిల్దార్ ప్రసాద్ అధ్యక్షతన ఇబ్రహీంపట్నం మండలంలో వివిధ ప్రభుత్వ పాఠశాలలో పని చేయుచున్న మధ్యాహ్న భోజన కార్మికులకు, ప్రధానోపాధ్యా యుల కు మధ్యాహ్న భోజన పథకం అమలు పై రైతు వేదిక ఇబ్రహీంపట్నం నందు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మధ్యాహ్న భోజన కార్మికులు పరిశుభ్ర వాతావరణంలో వంటలు చేయగలరని, అలాగే మధ్యా హ్న భోజనం విషయంలో ఎక్కడ అలసత్వం ప్రదర్శించకూడదని ప్రధానోపా ధ్యాయులకు సూచించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి చంద్రశేఖర్, మండల విద్యాధికారి మధు, జడ్పీ స్కూల్ కాంప్లెక్స్ ఇబ్రహీంపట్నం ఎం రాజన్న, వివిధ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు, ప్రధానోపాధ్యాయులుపాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీలకు ఎంపిక

**సూర్య ఇబ్రహీంపట్నం**



హైదరాబాదులో జరిగే పునరుత్పాదక ఇంధన వనరులు అనే అంశంపై జరిగే వ్యాసరచన పోటీలకు ఇబ్రహీంపట్నం మండలం గోధూర్ జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన విద్యార్థిని తోట రూప్లాషా ఎంపిక అయ్యారు. ఇట్టి సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యులు బండారి మధు, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని అభినందించారు.

# ముఖ్యమంత్రి పర్యటన ప్రశాంతంగా జరిగేలా చూడాలి

## - రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్

**సూర్య-గోదావరిఖని**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం పెద్దపల్లి జిల్లా పర్యటనకు వస్తున్న సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో పర్యటన జరిగేందుకు పటిష్టమైన బందోబస్తు చేపట్టాలని రామగుండం కమిషనరేట్ పరిధిలోని రెండు జిల్లాల పోలీసు అధికారులకు ఇక్కడి పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఆదేశించారు. ఈ మేర కు సోమవారం కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పోలీసు అధికారులతో రామగుండం కమిషనరేట్ కార్యాలయంలో సీఎం పర్యటన సందర్భంగా ఏర్పాట్లపై సమీక్షించారు. బందోబస్తు ఏర్పాట్లు, పార్కింగ్ స్థలాలు, విఐపి లు వచ్చే మార్గాలు,




ప్రవేశ మార్గాలు, సభకు వచ్చే ప్రజల రాకపోకల సౌకర్యం, ట్రాఫిక్ మార్గదర్శకాలలు, ప్రధాన రహదారులు, పార్కింగ్ ప్రత్యేక ప్రాంతాలు గుర్తింపు అనుగుణంగా ఏర్పాట్లు, వివిధ శాఖల సమన్వయం, అత్యవసర పరిస్థితిలలో అంబులెన్స్, ఫైర్ సర్వీస్ తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. బందోబస్త్ విధులకు సంబందించిన డ్యూటీ చార్ట్ స్పష్టంగా కేటాయించాలని, స్పెషల్ టీమ్‌ల ఏర్పాట్లు తదితర అంశాలపై సమీక్షా సమావేశంలో అధికారులతో చర్చించి సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులకు సీపీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇంకా ఈ సమావేశంలో పెద్దపెల్లి డిసిపి చేతన, మంచిర్యాల డీసీపీ భాస్కర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘ వేంద్ర రావు, గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, మంచిర్యాల ఏసీపీ రత్నాపురం ప్రకాష్, జైపూర్ ఏసీపీ ఆరే వెంకటేశ్వర్, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, సిసిఎస్ ఏసీపీ వెంకటస్వామి, టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లారెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు, ఏఆర్ ఏసీపీ సుందర్ రావుతో పాటు వివిధ విభాగాల ఇన్స్పెక్టర్‌లు, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# రోడ్డు సైడ్‌లో మొరం కొరకు నిధులు కేటాయించండి

## - మంత్రి శ్రీధర్ బాబుకు వినతిపత్రం సమర్పించిన జూలపల్లి వాసులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలం జూలపల్లి మల్లికార్జున స్వామి ఆలయం నుండి ప్రశాంత్ నగర్ వరకు ఇటీవల వేసిన రోడ్డుకు ఇరువైపుల మొరంతో నింపాలని జూలపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ గొల్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబుకు వినతి పత్రం సమర్పించారు. జూలపల్లి గ్రామంలోని పెద్దమ్మ దేవాలయం నుండి పర్వతాల మల్లికార్జున టెంపుల్ నుండి వయా ప్రశాంత్ నగర్ వరకు సింగరేణి వారు 50 లక్షల రూపాయల నిధులతో రోడ్డు కేవలం అడ్డం 10 ఫీట్ల వెడల్పు మాత్రమే రోడ్డు వేశారు. దీంతో రోడ్డున వెళ్లేందుకు ఇబ్బందులకు గురవుతున్నారు. అలాగే ట్రాక్టర్లు వెళ్లేందుకు



కూడా ఇబ్బందిగా మారిందని ఒకే మారు రెండు వెళ్లకుండా ఇరుకుగా రోడ్డు తయారైందని అవినీతిపత్రంలో పేర్కొన్నారు. వాహనదారుల ఇబ్బంది కలగకుండా రోడ్డుకు ఇరువైపులా సుమారు 20 లక్షల వ్యయంతో మొరం పోసి వెడల్పు చేయాలని కోరారు. అలాగే ఈనెల 8న స్వామి వారి కళ్యాణం మరియు శోభాయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించబడును. ఆ సమయంలో వాహనాలు ఎక్కువ రావడం వల్ల ఇబ్బందులకు భక్తులు కాకుండా చూడాలని కోరారు. అలాగే మల్లికార్జున స్వామి ఆలయం వద్ద కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని మంత్రిని కోరగా శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించినట్లు శంకర్ తెలిపారు. అలాగే సింగరేణి ద్వారా రెండువైపులా మురం పోయించేందుకు సింగరేణి ఎండి బలరాం నాయక్ తో శ్రీధర్ బాబు మాట్లాడారు. వెంటనే మొరం పోయించేలా చర్యలు తీసుకుంటామని బలరాం నాయక్ తెలిపారు. మొరం పోయించేందుకు బలరాం నాయక్ కు విన్నవించిన మంత్రికి మరియు బలరాం నాయక్ ధన్యవాదాలు తెలిపారు.

# ప్రియుడి ఇంటి ముందు బైఠాయించిన యువతి

**- నాలుగేళ్లుగా శారీరకంగా వాడుకొని మోసం చేశాడని ఆవేదన**

**- మోసపోయిన యువతికి మహిళా సంఘాల మద్దతు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



నాలుగు సంవత్సరాలు ప్రేమించి శారీరకంగా వాడుకొని తనను మోసం చేశాడంటూ ఓ యువతి ప్రియుడి ఇంటి ముందు బైఠాయించిన సంఘటన పెద్దపెల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం కునారం గ్రామంలో చోటుచేసుకుంది. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని కూనారం గ్రామానికి చెందిన జంగిటి అనిల్ అనే యవకుడు తనను నాలుగు సంవత్సరాలుగా ప్రేమించి శారీరకంగా వాడుకొని పెళ్లికి నిరాకరిస్తున్నాడని అదే గ్రామానికి చెందిన దాసరి ప్రత్యూష ప్రియుడి అనిల్ ఇంటి ముందు టెంట్ వేసుకొని మహిళా సంఘాలతో, గ్రామస్తులతో కలిసి బైఠాయించి నిరసన వ్యక్తం చేసింది. గత నాలుగు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నామని తనను శారీరకంగా వాడుకొని ఎన్నిసార్లు పెళ్లి చేసుకోమని అడుగుతే అనిల్ నిరాకరిస్తూ వస్తున్నాడని అనిల్‌తో వివాహం జరిపించేంతవరకు ప్రియుడు అనిల్ ఇంటి ముందు బైఠాయిస్తానని అనిల్‌తో వివాహం జరిపించాలని ప్రియురాలు ప్రత్యూష డిమాండ్ చేస్తుంది. ప్రత్యూషకు న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని మహిళా సంఘాలు తెలిపారు.



# గణిత టాలెంట్ పరీక్షలో విద్యార్థుల ప్రతిభ

**సూర్య-పెద్దపల్లి రూరల్**



గణిత టాలెంట్ పోటీలు సోమవారం పెద్దపల్లి బాలికల ఉన్నత పాఠశాల నిర్వహించారు. ఆంగ్ల మాధ్యమంలో జశ్వంత్, సోని, అక్షయ, తెలుగు మాధ్యమంలో మనిశ్రీ, దీపిక, ఐశ్వర్య, గురుకుల పాఠశాల విభాగంలో అక్షిత, హైందవి, శ్రీజ వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా విద్యాధికారి హన్మంతు హాజరై పోటీలను పరిశీలించారు. పాఠశాల ఇంచార్జి ఏసు రత్నం, రవికుమార్, అనిల్, మోహన్, కుమార్ పాల్గొన్నారు.

## టగ్ ఆఫ్ వార్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శిగా సంపత్

**సూర్య - సుల్తానాబాద్**



తెలంగాణ రాష్ట్ర టగ్ ఆఫ్ వార్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శిగా సుల్తానాబాద్ పట్టణానికి చెందిన ఆలేటి సంపత్ కుమార్ ను హైదరాబాద్ ఎల్బీ స్టేడియం లో ఆదివారం నిర్వహించిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టగ్ ఆఫ్ వార్ క్రీడలలో జాతీయ,రాష్ట్ర స్థాయి లో పలువురు క్రీడాకారులను ప్రోత్సహిస్తూ, గత పది ఏళ్లుగా అసోసి యేషన్ అందిస్తున్న సేవలను గుర్తించిన రాష్ట్ర టగ్ ఆఫ్ వార్ సంఘం అలేటి సంపత్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా టగ్ ఆఫ్ వార్ అసోసియేషన్ అధ్యక్షులు వరప్రసాద్, రాజన్న, జిల్లా యువజన క్రీడా అధికారి అక్కపాక సురేష్, ఉమ్మడి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ బాధ్యులు నందెల్లి మహిపాల్, కసిరెడ్డి జనార్దన్‌లు సంపత్‌ను అభినందించారు.

# వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలి

**- సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**

**సూర్య మంథని రూరల్**



వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ సూచించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధి మంథని మండలం సూరయ్యపల్లి, కాకర్లపల్లి, ఎక్లాస్ పూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తూకం వేసి వెంటనే రైస్ మిల్లులకు తరలించాలన్నారు. ప్రతీ సెంటర్ లో హమాలిల సంఖ్యను పెంచి కొనుగోళ్లను వేగిరం చేయాలన్నారు. వరి ధాన్యం తడవకుండా టార్పాలిన్లతో కప్పి ఉంచుకోవాలని రైతులకు సూచించారు. ఈ సందర్భంగా కేంద్రాల్లోని కొనుగోలు ప్రక్రియను పరిశీలించి సెంటర్ ఇన్చార్జీలకు పలు సూచనలు చేశారు. సింగిల్ విండో చైర్మన్ వెంట సంఘ డైరెక్టర్ ఆకుల రాజబాబు తదితరులు ఉన్నారు.

# కస్తూరిబా హాస్టల్‌లో భోజనం చేసిన ఎంపీడీఓ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం పన్నూరు గ్రామంలో కస్తూరిబా పాఠశాల హాస్టల్ ను సోమవారం ఎంపీడీఓ బద్రి శైలజా రాణి తనిఖీ చేశారు. ఈ మధ్యకాలంలో ప్రభుత్వంలో ఫుడ్ పాయిజన్ జరుగుతున్న క్రమంలో ఆమె ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్టల్ భోజనశాలను పరిశీలించారు. పిల్లలతో కూర్చొని భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరేండెంట్ ఇల్లటం ప్రదీప్, పంచాయతి సెక్రటరీ భూక్య ప్రేమలత పాల్గొన్నారు.

# ముత్తారం మండల ఎంపీఓ గా గోవర్ధన్

**సూర్య ముత్తారం**



ముత్తారం మండల ఎంపీఓగా గోవర్ధన్ విధుల్లో చేరారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలో ఎంపీఓగా విధులు నిర్వహిస్తున్న ఎస్. గోవర్ధన్ బదిలీపై ముత్తారం మండలంలో ఎంపీఓగా ఎంపీడీవో సురేష్ చేపల మీదుగా విధుల్లో చేరారు. ఇంతకు ముందు ముత్తారం మండలంలో గ్రామ పంచాయితీ కార్యదర్శిగా విధులు నిర్వహించారు. అదే మండలానికి ఎంపీఓగా రావడం చాలా ఆనందంగా ఉందన్నారు.

# విశ్రాంత ఉద్యోగులు జీవన ప్రమాణ పత్రం అందజేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఉద్యోగ విరమణ పొందిన సింగరేణి ఉద్యోగులు వారికి సమీపంలో గల మీ సేవా కేంద్రంలో సంప్రదించి జీవన ప్రమాణ పత్రం అందజేయాలని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియా పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం ఒక ప్రకటనలో తెలియజేశారు. కోల్ మైన్స్ పెన్షన్ స్కీం క్రింద పింఛన్ పొందుతున్న వారు, అలాగే కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్మెంట్ మెడికేర్ స్కీమ్ క్రింద వైద్య సేవలు పొందుతున్న సింగరేణి విశ్రాంత ఉద్యోగులు తప్పనిసరిగా నవంబర్ మాసంలో ఈ జీవన ప్రమాణ పత్రం అందజేయాల్సి ఉంటుందని, అందజేయని వారు వెంటనే మీసేవా కేంద్రంలో రెండింటికీ విడివిడిగా జీవన ప్రమాణ పత్రం అందజేయాలని కోరారు. జీవన ప్రమాణ పత్రం అందజేయనిచో వారి పింఛన్, వైద్య సేవలు నిలిపివేయబడతాయని తెలిపారు.

# బజార్ బంద్‌ను జయప్రదం చేయండి

## - మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్

**సూర్య-గోదావరిఖని**

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో అభివృద్ధి పేరిట జరుగుతున్న కూల్చివేతలకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నాడు తలపెట్టిన బజార్ బంద్‌లో అన్ని వర్గాల ప్రజలు, వ్యాపారస్తులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కోరారు. ఈ మేరకు సోమవారం ఆయన పట్టణంలో పలువురు వ్యాపారస్తులను కలిసి బంద్‌లో స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ గోదావరిఖని పట్టణంతో పాటు ఎన్టీపీసీ ఏరియాలో రోడ్డు వెడల్పు పేరుతో కూల్చివేతలకు గురి అయ్యే చిరువ్యాపార సంస్థలకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ బంద్ కు పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఇప్పటికే



రామగుండం పారిశ్రామిక జనాభా తగ్గుముఖం పట్టడంతో పాటు వ్యాపారాలు కూడా అంతంత మాత్రమే నడుస్తున్నాయని, ఇటువంటి పరిస్థితుల్లో చిరు వ్యాపారుల పొట్టను కొట్టి కార్పొరేట్ సంస్థలను ఇక్కడికి తీసుకురావడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. అభివృద్ధి పేరిట విధ్వంసం చేపట్టడం ఇప్పటికైనా మానుకోవాలని, అధికారులు ముందస్తు ప్రణాళికలు ఏమీ లేకుండా కూల్చివేతలు చేపడితే భవిష్యత్తులో జరగబోయే పరిణామాలకు బాధ్యులు కావలసి వస్తుందని హెచ్చరించారు. చిరు వ్యాపారులకు ఎటువంటి ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయకుండా వారి వ్యాపార సంస్థలను కూల్చివేయడం దుర్మార్గం అని అన్నారు. చిరువ్యాపారులకు న్యాయం జరిగేంతా వరకు తాను పోరాడుతని, మంగళవారం తలపెట్టిన బజార్ బంద్‌లో వ్యాపారులు, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని చందర్ మరో మారు కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు గాదం విజయ, జనగామ కవిత సరోజినీ, బాదె అంజలి, బీఆర్ఎస్ నాయకులు మూల విజయ రెడ్డి, చల్లా రవీందర్ రెడ్డి, నారాయణదాసు మారుతి, సట్టు శ్రీనివాస్, జడ్సన్, తిమ్మెతి, ఇరుగురాళ్ల శ్రావన్, చింటూ, ముద్దసాని సంధ్యా రెడ్డి, ఆవునూరి వెంకటేష్, స్వప్న, రాము తదితరులు పాల్గొన్నారు.

# టెట్ అభ్యర్థులకు ఉచిత కోచింగ్

## - పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

వివిఎన్ఆర్ క్లాసెస్ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న టెట్ అభ్యర్థులకు ఉచిత శిక్షణ తరగతులను టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో అల్ఫోర్స్ విద్యా సంస్థ ఆధ్వర్యంలో ఐఐటి నీటిలో శిక్షణ ఇచ్చిన మాదిరిగానే టెట్ అభ్యర్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు ఈ మేరకు ఆయన క్యాంప్ ఆఫీస్ లో టెట్ శిక్షణకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటికే పలు నియోజకవర్గాల పర్యటించిన పర్యటనలో భాగంగా నిరుద్యోగులకు అందుబాటులో ఉచితంగా ఆల్ ఫోర్స్ ఈ క్లాస్ యాప్ ను



అందజేయగా అందులో ఇప్పటికే 50000 మంది అభ్యర్థులు రిజిస్టర్ చేసుకున్నట్లు ఆయన తెలిపారు అందులో 56 కాంపిటీటివ్ ఎగ్జామ్స్ సంబంధించి స్టడీ మెటీరియల్ ఉంచినట్లు ఆయన వివరించారు అలాగే కరీంనగర్ చెందిన యువత కోసం టెట్ అభ్యర్థులకు ఉపయోగపడేలా వీఎన్నార్ క్లాసెస్ పేరుతో తరగతులు నిర్వహించనున్నట్లు చెప్పారు ఇందులో భాగంగా తరగతులు జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో తరగతులు ఉంటాయన్నారు. ఇందు కోసం అభ్యర్థులు డిసెంబర్ 3,4 తేదీలలో ఆన్లైన్లో రిజిస్టర్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులను ఎంపిక చేసి తరగతులు నిర్వహిస్తామని ఆయన వివరించారు ఎందుకోసం హైదరాబాదు నుంచి సీనియర్ ఫ్యాకల్టీ తో తరగతులు నిర్వహిస్తామని చెప్పారు ఎందుకు సహకరించిన కిడ్స్ ట్యుటోరియల్ నిర్వాహకులు సత్యం టీచర్స్ అకాడమీ నిర్వాహకుడు చందు లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ తరగతులు ఉదయం 9 గంటల నుంచి ఐదు గంటల వరకు తరగతులు ఉంటాయని అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## జిల్లా కలెక్టర్, సిపిలను కలిసిన

# తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ కరీంనగర్ జిల్లా నాయకులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఇటీవల తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ కరీంనగర్ జిల్లా ఎన్నికలల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన టీజీవో సంఘ నాయకులందరూ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఐఎఎస్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చ మిచ్చి సంఘ సభ్యులను పరిచయం చేయడం జరిగింది. అదేవిధంగా కమిషనర్ ఆఫ్ పోలీస్ అభిషేక్ మహంతిని పుష్పగుచ్ఛమిచ్చి నూతన కమిటీని పరిచయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, కమిషనర్ ఆఫ్ పోలీస్



నూతనంగా ఎన్నికైన టువంటి గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు మడిపెల్లి కాళీచరణ్‌ని, కార్యదర్శి అర వింద్ రెడ్డిని వారి కార్యవర్గాన్ని అభినం దించారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంగేం లక్ష్మణరావు, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీ నాగరాజు, లైబ్రేరియన్ రామ్మోహన్, వెంకటేశ్వరరావు, రామచంద్రారెడ్డి, రాజేశ్వరి, గడ్డం సుధాకర్, లక్ష్మీనరసింహారావు, రోహిత్, వీణ, మమత, అభినయ్ రెడ్డి, రాజు, కొండల్ రెడ్డి, రాజమహేందర్ రెడ్డి, చంద్రకళ, రాజశేఖర్ రెడ్డి, రాజశేఖర్, జోయల్, రాకేష్, హమీద్ షా, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, రాజు నాయక్ పాల్గొన్నారు.

## దుర్గమ్మ ఆలయ నిర్మాణానికి విరాళాలు

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న దుర్గమ్మ ఆలయ నిర్మాణానికి పలువురు విరాళాలు అందజేశారు. సుద్దాల గ్రామానికి చెందిన ఉప్పుల దేవయ్య రూ.26016, పొలాస



(మాల్యాల) అంజయ్య రూ.25016, పల్లిమక్త గ్రామానికి చెందిన అలిపిరి మల్లారెడ్డిరూ.10016,పంచాయతీ కార్యదర్శి నాయిని రాజు రూ.8 వేలు విరాళాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణానికి విరాళాలు అందజేసిన దాతలకు ఆలయ కమిటీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## వాటర్ ట్యాంక్ ప్రమాదకరంగా ఉందని ఫిర్యాదు

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో వాటర్ ట్యాంకు, టేకు చెట్లు ప్రమాదకరంగా ఉన్నాయని స్థానికులు ప్రజావాణిలో ఫిర్యాదుచేశారు. ట్యాంక్ కింద ఉన్న టేకు చెట్ల వల్ల కాకులు నివాసం ఏర్పరచుకొని



ఇండ్లలోని ట్యాంకులలో రెట్టలు వేస్తున్నాయని పేర్కొన్నారు. అలాగే చెట్లపై కోతులు చేరి ఇళ్లల్లో వంట సామాగ్రి ఎత్తుకెళ్తున్నాయని తెలిపారు. వాటర్ ట్యాంకు పగుళ్లుఏర్పడి ప్రమాదకరంగా మారిందని తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## విజ్ఞాన్‌లో మాక్ పోలింగ్

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని విజ్ఞాన్ పాఠశాలలో సోమవారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా



పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ యాదవ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా ముఖ్యమని, 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు ఓటు వేయడానికి అర్హులని, మన ఓటు ద్వారా మంచి నాయకుడిని ఎన్నుకొని, అభివృద్ధి చెందడంలో మన ఓటు చాలా కీలకమని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా మన ఓటును తప్పకుండా వినియోగించుకోవాలని, మన ఓటుతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించవచ్చని, ప్రలోభాలకు లొంగకుండా మన ఓటుని వేయాలని తెలిపారు. అనంతరం ఎన్నికైన విద్యార్థులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ తిరుపతి యాదవ్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల అంత్యక్రియల చార్జీలు పెంపు

**సూర్య, హుజురాబాద్**

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు మరణిస్తే ప్రభుత్వం ఇస్తున్న అంత్యక్రియల ఖర్చులను రూ.20 వేల నుంచి రూ.30 వేలకు పెంచుతూ జిఓ నెంబర్ 247ను సోమవారం జారీ చేసింది. మొదటి పే రివిజన్ కమిషన్ సిఫార్సుల మేరకు ఈ ఉత్తర్వులను ప్రభుత్వం జారీ చేసింది. అంత్యక్రియల ఖర్చులు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు ఎండి ముజాహిద్ హుస్సేన్ కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

**- ఎస్సై సి.హెచ్. రవి కిరణ్**

**సూర్య పెగడపల్లి**



విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో పాల్గొని ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలని పెగడపల్లి ఎస్సై సి.హెచ్ రవికిరణ్ అన్నారు. మహారాష్ట్రలోని పూణేలో ఒకినోవా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ 27 నేషనల్ ఛాంపియన్షిప్ ఆధ్వర్యంలో జరిగిన కరాటే పోటీలో మండలంలోని బతకపల్లి గ్రామానికి చెందిన 8వ తరగతి విద్యార్థి వడుకపురం జశ్వంత్ కరాటే పోటీలో పాల్గొని ప్రతిభ కనబరిచి మొదటి బహుమతి గా గోల్డ్ మెడల్ సాధించాడు. ఉత్తమ రిఫరీగా క్యాస రాజశేఖర్ అవార్డులు సాధించారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్లో సోమవారం ఎస్సై రవి కిరణ్ సన్మానం చేసి అభినందించారు. సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు మానసిక ఉల్లాసానికి క్రీడలు మరింత దోహదపడతాయని, కరాటే ఆత్మవిశ్వాన్ని పెంపొందించి ఆత్మరక్షణకు, ఆడపిల్లలకు తప్పనిసరియని అన్నారు.

## తాటిపల్లి గురుకుల బాలికల పాఠశాలను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్

**సూర్య మల్యాల**

మండలంలోని తాటిపల్లిగురుకుల బాలికల పాఠశాలను సోమవారం చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ బిఆర్ఎస్ నాయకులతో కలిసి సందర్శించారు ఈ సందర్భంగా రవిశంకర్ వంటలను పరిశీలించారు. రోజు వంటలు



ఎలా ఉంటున్నాయని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పోతారం సింగల్ విండో చైర్మన్ సాగర్ రావు, మాజీ ఎంపీపీ తైదల శ్రీలత, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగం శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు రౌతు రవివర్మ, బందారపు అజయ్ కుమార్, సుంకే అనిల్ వెంకటేష్, జలంధర్ అఖిల్, ఎండి అజార్, గుడేటి సంతోష్, బెజ్జంకి చిన్న దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ రోండి రాజు కు సన్మానం

**సూర్య వేములవాడ**

వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రోండి రాజును మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ ఆదిల్ పాషా, రూరల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ చిలుక ప్రభాకర్ బుత్ అధ్యక్షులు హరి నందన్ రెడ్డి, సీనియర్ నాయకులు




ఈసంపెల్లి పరుశురాములు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాబోయే రోజుల్లో స్థానిక ప్రాంత రైతాంగానికి మార్కెట్ కమిటీ రోండి రాజు అమూల్యమైన సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు.

# ముసుగులు తొలగించేలా చర్యలు చేపట్టండి...

## - లేదంటే ఆందోళనలకు సిద్ధం - తహసీల్దార్ కు వినతిపత్రం ఇచ్చిన జేఏసి నాయకులు

**సూర్య తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండల కేంద్రం ఆర్టిసి బస్టాండ్ ముందు నెలకొల్పిన మహనీయుల విగ్రహాలపై ముసుగులు తొలగించేందుకు అవసరమైన చర్యలు చేపట్టేలా ప్రభుత్వానికి నివేదించాలని తిమ్మాపూర్ జేఏసి నాయకులు సోమవారం తహసీల్దార్ కార్యాలయం లో వినతిపత్రం అందించారు.గత ప్రభుత్వం లో రెండేళ్ల క్రితం నెలకొల్పిన అంబేద్కర్ మరియు బాబు జగ్జీవన్ రాం ల విగ్రహాలపై ముసుగులు తొలగించడం లో జరుగుతున్న కాలయాపన పై అఖిల పక్ష పార్టీ లు, ప్రజాసంఘాలు,ప్రజాసామ్యవాదులంతా కలిసి ఇటీవల జేఏసి గా ఏర్పడిన క్రమంలో మొదటిసారిగా తహసీల్దార్ కు వినతిపత్రం ద్వారా కార్యాచరణ ప్రారంభించనున్నట్లు సభ్యులు పేర్కొన్నారు.విగ్రహాలపై ముసుగులు తీయకపోవడం తో మహనీయుల విగ్రహాలకు గౌరవం కల్పించడం లో ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్తాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు వినతిపత్రం లో పేర్కొన్నారు. ముసుగులు తొలగించడం లో జరుగుతున్న నిర్లక్ష్యం



విషయంలో, స్థానికంగా ఏర్పడుతున్న సమస్యలపై ప్రభుత్వం అధికారులకు స్పష్టమైన నివేదిక ఇవ్వాలని తహసీల్దార్ ను వినతిపత్రం లో కోరారు. జేఏసి కన్వీనర్ లు మాతంగి శంకర్, దుంధ్ర రాజయ్య, సుగుర్తి జగదీశ్వరాచారి, తీన్మార్ మల్లన్న సభ్యులు అఖిల్ పాషా లు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రాం ల విగ్రహాలపై ముసుగులు తొలగించాలని ఏర్పాటు చేసిన జేఏసి వెనక ఎవ్వరి ప్రొధ్భలం లేదని ముఖ్యనాయకులు గమనించాలని తెలిపారు. ఒక వారం పాటు శాంతియుత నిరసన కార్యక్రమాల ద్వారా ప్రజల్లోకి వెళ్తామని అన్నారు. అధికార పార్టీ ప్రజాప్రతినిధులు స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మరియు మంత్రి పొన్నం ప్రభాకర్ ను కూడా కలుస్తామని అన్నారు. అయినప్పటికీ సమస్య పరిష్కారం కనట్లాయితే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టుతామని పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎన్నో ప్రభుత్వ కార్యాలయాలకు స్థానిక గ్రామపంచాయతీ తీర్మానం తో అనుమతులిచ్చారని, కేవలం మహనీయుల విగ్రహాల విషయంలో ఎందుకు గ్రామ పంచాయతీ తీర్మానం ను పక్కన పెట్టుతున్నారని ప్రశ్నించారు. ముసుగులు తొలగించడం విషయం లో త్వరలో స్థానిక ఎమ్మెల్యే ను కలుస్తామని తెలిపారు.తహసీల్దార్ అందుబాటులో లేకపోవడం తో సీనియర్ అసిస్టెంట్ షరీఫ్ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసి కన్వీనర్ వంతడుపుల సంపత్,సభ్యులు పార్నంది జలపతి, కొయడ మురళీ,బోయిని తిరుపతి, సందుపట్ల మల్లేశం,కొమ్ము సంపత్,తుర్పాటి అజయ్, గజా సాగర్,ఇనుకొండ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## కీర్తిశేషులు బుర్ర కొండయ్య జ్ఞాపకార్థంగా 32 డివిజన్ పారిశుద్ధ్య కార్మికులకు స్వెట్టర్ పంపిణీ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

సోమవారం రోజున 303 డిస్ట్రిక్ట్ వాకర్స్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ డిప్యూటీ గవర్నర్ బుర్ర జగదీశ్వర్ గౌడ్ నాన్న కీర్తిశేషులు బుర్ర కొండయ్య జ్ఞాపకార్థ సమావేశంలో 32 డివిజన్ పారిశుద్ధ్య కార్మికులకు స్వెట్టర్ పంపిణీ చేసి వారిని సన్మానించారు ఈ సమావేశంలో 303డిస్ట్రిక్ట్ వాకర్స్ ఇంటర్నేషనల్ ఏరియా కో ఆర్డినేటర్ సుధాకర్ రావు, డిప్యూటీ గవర్నర్లు జగదీశ్వర్ గౌడ్,రవీందర్,రమణారెడ్డి , మధుకర్ సిఐ సిరిసిల్ల, లక్ష్మినారాయణ సిఐ మానకోడూర్ జిల్లా ప్రతినిధిలు అశోక్, తిరుపతి, రాజయ్య గౌడ్, సీనియర్ వాకర్స్ రాజయ్య,నర్సింగరావు, నాగేశ్వర్రావు, మల్లారెడ్డి, శ్రీనివాస్,సుధాకర్ రెడ్డి, పోచయ్యగౌడ్, నారాయ ణరెడ్డి,యెల్ల య్య, రాజమల్లయ్య, నా స్వామి,వాకర్స్ కమిటీ సభ్యులు,సీనియర్ వాకర్స్ తదితర వాకర్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయాలి

### - సిపిఐ నాయకుల డిమాండ్

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో భారత కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేయడం చాలా సంతోషం కానీ పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయక పోవడం చాలా బాధాకరం అని చాలా మంది రైతులు అన్నారు దీని పై సంబందించిన అధికారులు విచారణ జరిపించి వెంటనే రుణమాఫీ చేయాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు గతంలో చాలా మంది రైతులు అధికారులు తో ఫోటో లు దిగిన వాళ్ళు కు కూడా రుణమాఫీ జరగలేదు అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయాలనీ అన్నారు ఈ కార్యక్రమం లో మండల కార్యదర్శి కాంతలా అంజిరెడ్డి సహాయ కార్యదర్శి చొక్కాల శ్రీశైలం మండల నాయకులు కూన మల్లయ్య బోయిని మల్లయ్య నయీమ్ కోర్వి చెంద్రయ్య పాల్గొన్నారు.

## బీఆర్ఎస్వి గురుకుల పర్యటన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ నియోజకవర్గం లో మాజీ జిల్లా గ్రంథా లయ సంస్థ చైర్మన్, కరీం నగర్ బీఆర్ఎస్ విద్యార్థి విభాగం జిల్లా కో ఆర్డినేటర్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ వి గురుకుల పర్యటన కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా కరీంనగర్ లోని సుమారుగా 10 గురుకుల మరియు కేజీబీవీ మోడల్ స్కూల్ అన్ని కలిపి సందర్శించారు.ఈ సందంర్భంగా వారికి వివిధ రకాల సమస్యలను విద్యార్థులు తెలియజేసినారు. వాటిని ఒక నివేదిక రూపంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కమిటీకి అందజేస్తున్నారు వాటన్నింటిని కలిపి రాబోవు అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వానికి టీఆర్ఎస్ పార్టీ నివేదించబోతుంది.కావున అన్ని గురుకులాల్లో వారి సమస్యలను టిఆర్ఎస్వి నుండి వచ్చే ప్రతినిధులకు తెలియజేయాలని ఉన్న మనీ కుమార్ గౌడ్ తెలియజేశారు. ఈ సందర్భంగా వివిధ అంశాలను విద్యార్థుల నడిగి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రతి పాఠశాల, కళాశాలలో పూర్తిస్థాయిలో వివిధ సమస్యల పైన ఒక నివేదిక తయారుచేసి మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నేతృత్వంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి కమిటీకి అందజేయనున్నారు.ఈ కార్యక్రమంలో రాబోవు రెండు మూడు రోజుల్లో గంగుల కమలాకర్ కూడా నగరం లోని వివిధ గురుకులాలను పరిశీలనకు స్వయంగా వెళ్ళనున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్. వి నగర అధ్యక్షులు బొంకూరి మోహన్, టిఆర్ఎస్ వివిధ అనుబంధ సంఘాల నాయకులు మొగిలి గణేష్, ఏదుల జితేందర్, శనిగరపు సతీష్ గుర్రం మహేందర్ సోహెల్ పరుశురాం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## పారమిత పాఠశాల విధ్యార్థుల క్షేత్ర పర్యటన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



నగరంలోని పారమిత ఉన్నత పాఠశాల విధ్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా డిసెంబర్ 2 రోజున భువనగిరి జిల్లాలోని ఉద్యానవనాన్ని విద్యార్థిని విద్యార్థులు సందర్శించారని పాఠశాల ప్రధానోపాద్యాయులు ప్రశాంత్ తెలిపారు. క్షేత్ర పర్యటనలో భాగంగా 5వతరగతి చదువుతున్న 200 మంది విధ్యార్థులు భువనగిరి పట్టణం లోని ఉద్యానవనాన్ని ప్రత్యక్షంగా చూసి వివిధ రకాల పంటలు పండించే వ్యవసాయ క్షేత్రాలను కలియ తిరుగుతూ... పొలం దున్నటం, వరి నాటు వేయడం, పంట పొలాలకు నీటిని అందించే విధానాలు అక్కడి రైతులను ఇంటర్వ్యూ విధానంలో అడిగితెలుసుకున్నారు. ఈ క్రమంలో చిన్నారులు స్వయంగా వరి నాట్లు వేసి, పంట పొలాలకు నిరందించి రైతన్న పడే కష్ట సుఖాలను తెలుసుకున్నారు. ఈ క్షేత్ర పర్యటనను ఉద్ధేశించి పారమిత పాఠశాలల చైర్మన్ డా:ఇనుగంటి ప్రసాదరావు మాట్లాడుతూ "అన్నం పరబ్రహ్మ స్వరూపం" అలా మనందరికి అన్నం పెట్టె రైతు యొక్క కష్ట సుఖాలు చిన్నతనం నుండే తెలుసుకొని రైతు యొక్క గొప్పతనాన్ని తెలుసుకునేలా వివరించడం హర్షించదగిన శుభ పరిణామం అని విద్యార్థులను అభినందిస్తూ ఇలాంటి విజ్ఞాన విహారయాత్రలు విద్యార్థులకు మానసికోల్లాసానికి విషయ పరిజ్ఞానానికి ఎంత గానో ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. ఇట్టి క్షేత్ర పర్యటనకు సహకరించిన తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ అనుకర్ రావు, వినోదరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, సమన్వయ కర్త శ్వేత ఉపాధ్యాయులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ జిల్లా అధ్యక్షునిగ ముల్కల కుమార్

### - హ్యాట్రిక్ ఏకగ్రీవం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఏ.లక్ష్మారెడ్డి ఎన్నికల అధికారిగా,రాష్ట్ర కార్యదర్శులు వెంకట్,గోల్కొండ శ్రీధర్ ఎన్నికల పరిశీలకులుగా నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షునిగా ముల్కల కుమార్ హ్యాట్రిక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.సంఘ నాయకునిగా విద్యాధికారులకు ఉపాధ్యాయులకు మధ్య సంధానకర్తగా ఉంటూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, విద్యారంగ అభివృద్ధికి పాటుపడుతున్నారు.ఒకవైపు సంఘ నాయకునిగా ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతర పోరాటం కొనసాగిస్తూ,మరోవైపు ఉపాధ్యా యునిగా విద్యార్థులను వ్యాసరచన ఉపన్యాస పోటీలలో జిల్లాస్థాయి విజేతలుగా నిలపడంలో ముఖ్య భూమిక పోషిస్తున్నారు.2017లో అలుగోజు అనూహ్య,2018లో గుంపుల దేవకుమార్, 2019లో మారుముళ్ళ కౌశిక్,2022లో గుంటి మణికంఠ లు జిల్లా ప్రథమ ద్వితీయ విజేతలుగా నిలిచేలా ప్రోత్సహించారు.మండల స్థాయిలో అనేకమైన అవార్డులు రివార్డులు విద్యార్థులు కైవసం చేసుకునేలా కృషి చేశారు.2017లో మండల ఉత్తమ ఉపాధ్యాయునిగా, 2022లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు.ఎన్నిక పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు,సోదర సంఘాల బాధ్యులు,ఉపాధ్యాయులు హర్షాన్ని వ్యక్తపరిచారు.

## కాంగ్రెస్ మోసం పై గర్జించిన మానకొండూరు నియోజకవర్గ బిజెపి శ్రేణులు

### - కొత్తగట్టు నుండి అలుగునూరు చౌరస్తా వరకు భారీ వాహన ర్యాలీ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి అడ్డగోలు హామీలు, వాగ్దానాలు ఇచ్చి, 100 రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని ప్రజలను నమ్మించి మోసం చేసిందని, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు మానకొండూర్ నియోజకవర్గ బిజెపి శ్రేణులు ఆందోళన బాటపట్టారు. సోమవారం రోజున శంకరపట్నం మండలం కొత్తగట్టు, తాడికల్ ,గట్టుదుద్దనపల్లి, చెంజర్ల , మానకొండూర్, ముంజంపల్లి, పోరండ్ల, మన్నెంపెల్లి, ఇందిరానగర్ రామకృష్ణకాలనీ, తిమ్మాపూర్, మహాత్మా నగర్ , ఎల్ ఎండి కాలనీ మీదుగా అలుగునూరు చౌరస్తా వరకు భారీ వాహన ర్యాలీ చేపట్టింది. ఈ సందర్భంగా బిజెపి శ్రేణులు ఆయా గ్రామాలలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వాహన ర్యాలీని కొనసాగించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు, వాగ్దానాలు, ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేసే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విడిచి పెట్టేదిలేదని బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి,మాడ వెంకట్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ కరివేదా మహిపాల్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వేంకట్ రెడ్డి . బీజేపీ జిల్లా అధికార ప్రతినిధులు అలువెలి సమ్మిరెడ్డి, బొంతల కల్యాణ్ చంద్ర, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు కొమురయ్య, ఏలేటి చంద్రరెడ్డి , శంకరపట్నం, మనకొండూర్ ,గన్నెరువరం బెజ్జంకి మండల అధ్యక్షులు ఏనుగుల అనిల్,రాపాక ప్రవీణ్,నగునూరి శంకర్, కోలి పాక రాజు, నాయకులు దసరపు నరేందర్, కత్తి ప్రభాకర్ ,గొట్టే ముక్కల తిరుపతిరెడ్డి ,సొన్నకుల శ్రీనివాస్, బోణాల మోహన్ ,ఎర్రోజు లక్మన్ కోటా శ్రవణ్ రెడ్డి, కనుకం సాగర్, బీజిలి సారయ్య ,ప్రదీప్, పల్లె శివారెడ్డి ,అడప రవి, చిగురు శ్రీనివాస్, రాసమల శ్రీనివాస్, బోడ తిరుపతిరెడ్డి.,దాసరి సంపత్, బొజ్జా సాయి ప్రకాష్, పుదారి రమణ తదితరులు పాల్గొన్నారు

## మహా పాదయాత్ర చేసిన స్వామికి సన్మానం

**సూర్య తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలం నుస్తూలాపూర్ గ్రామానికి చెందిన పడాల రామస్వామి గౌడ్ గురుస్వామి శబరిమల మహా పాదయాత్ర పూర్తిచేసుకుని విచ్చేసిన సందర్భంగా నుస్తూలాపూర్ అయ్యప్ప స్వాముల బృందం సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో ఇంద్రనగర్ మాజీ సర్పంచ్ మెంగని రమేష్ ,బండమీది అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# నిధుల లేమితో అసంపూర్తిగా షాదీఖానా

**సూర్య, హుజురాబాద్**

పేద ముస్లింల వివాహ కార్యక్రమాలకు అవసరం అయ్యే షాదీఖానా నిధుల లేమితో కునారిల్లు తుంది. హుజురాబాద్ పట్టణ శివారులోని ఎస్సారెస్పీ కెనాల్ పక్కన నిర్మించిన షాదీఖానా ప్రారంభానికి నోచుకోలేదు. 1999లో మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి ఎస్సారెస్పీ భూమి కేటాయించగా, అప్పటి ఎంపి పొన్నం ప్రభాకర్ తన నిధుల నుండి 5 లక్షల రూపాయలు కేటాయించారు. అప్పటి నుండి నేటి వరకు షాదీ ఖానా ప్రారంభానికి నోచుకోలేదు. తరువాత నాటి హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్,



ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డిలు నిధులు మంజూరు చేయిస్తామని చెప్పినప్పటికి ఫలితం లేదు. హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జీ వి. ప్రణవ్ బాబు సైతం హామీ ఇచ్చారు. ఇప్పటికైనా సంబంధిత ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పంది%శీ%చి నిధులు మంజూరు చేయాలని ముస్లింలను కోరుతున్నారు.

### నిధులు మంజూరు చేయండి....

**- ముజాహిద్ హుస్సేన్....**



25 ఏళ్లుగా నిరుపయోగంగా ఉన్న షాదీఖానా నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని హుజుం-బాద్ డివిజన్ మస్జిద్ ఈద్గా కబ్రాస్తాన్ మేనేజ్ మెంట్ కమిటీ అధ్యక్షుల అసోసియేషన్ అధ్యక్షులు మహ్మద్ ముజాహిద్ హుస్సేన్ కోరారు.

# హెచ్ఐవి వ్యాధి నివారణకు ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలి..

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి నివారణకు వైద్య సిబ్బంది ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు. హెచ్ఐవి వచ్చిన వారు క్రమం తప్పకుండా మందులు వాడుతూ వ్యాధిని నియంత్రణలో ఉంచుకోవాలని సూచించారు. సోమవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం వద్ద జిల్లా కలెక్టర్ జెండా ఊపి అవగాహన ర్యాలీని ప్రారంబించారు. ఈ అవగాహన ర్యాలీలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.వెంకట్ రమణ ప్రోగ్రామ్ అధికారులు, నర్సింగ్ స్టాఫ్, ఆఫీస్ స్టాఫ్, ఐ.ఎం.ఏ డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు. ర్యాలీ ఫిలింభవన్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో హెచ్ఐవి వ్యాధి రోజురోజుకు తగ్గుముఖం పడుతున్నదని పేర్కొన్నారు. దీనిపై ప్రజల్లో అనేక అపోహలు ఉన్నాయని, హెచ్ఐవి వ్యాధి నివారణకు ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు.




వ్యాధి సోకిన వారు ధైర్యంగా ఉంటూ ఎప్పటికప్పుడు మందులు వాడుతూ ఉండాలని పేర్కొన్నారు. అనంతరం స్థానిక ఫిలింభవన్ లో ఎయిడ్స్ నివారణ, కుష్ఠ వ్యాధి కేసుల గుర్తింపు పక్షోత్సవాలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎయిడ్స్ వ్యాధి నివారణ చర్యలు, వాతావరణ మార్పులపై అందరితో ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి అంటుకునే వ్యాధి కాదు, అంటించుకునే వ్యాధి అని పేర్కొన్నారు. యువకుల్లో ముఖ్యంగా దీనిపై మరింత అవగాహన కల్పించాలని తెలిపారు. హెచ్ఐవి వ్యాధి నివారణకు గానూ టీకా తయారు చేసేందుకు పరిశోధనలు జరుగుతున్నాయని, త్వరలో అందుబాటులోకి వస్తుందని తెలిపారు. అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డా. సుధ మాట్లాడారు. రోజురోజుకు ఎయిడ్స్ కేసులు తగ్గుతున్నాయని పేర్కొన్నారు. హెచ్ఐవి వ్యాధి నివారణకు ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. అనంతరం విశిష్ట సేవలందించిన ఐసిటిసి కౌన్సిలర్లకు ప్రశంసా పత్రాలు బహుకరించారు. ఎయిడ్స్ పై నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కాలేజీ విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ నివారణ అధికారి, డా రవీందర్ రెడ్డి గారు, ఎయిడ్స్ ప్రోగ్రామ్ అధికారి సురేందర్ రెడ్డి, పి.ఓ.ఎం. హెచ్. ఎన్ డా సనా జవేరియా, ఐ.ఎం.ఏ ప్రెసిడెంట్, సెక్రెటరీలు డా. నరేశ్, కిషన్, పలు ఎన్జీవో సంఘాల ప్రతి నిధులు, ట్రాన్స్ జెండర్ అసోసియేషన్ అధ్యక్షురాలు,, కాలేజీల విద్యార్థులు, హెచ్ఐవి ఎయిడ్స్ కౌన్సిలర్స్, ఆశా కార్యకర్తలు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల కొరత తీరేదెన్నడు...!

**- సరిపడా ఉపాధ్యాయులు లేక విద్యార్థుల అవస్థలు - జిల్లా కలెక్టర్కు ప్రజావాణిలో విద్యార్థుల పిర్యాదు**

**సూర్య గంభీరావుపేట**

గంభిరావుపేట మండలం కొల్లమద్ది గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మొత్తం 92మంది విద్యార్థులు వుండగా కేవలం ఇద్దరూ టీచర్లు మాత్రమే ఉన్నారు. అందులో పాఠ శాల నిర్వహణ కోసం ప్రధాన ఉపాధ్యాయుడు మిగిలిన ఒక టీచర్ పిల్లలను చూడటం జరుగుతుంది. గత 10 సంవత్సరా లుగా పిల్లల తల్లి తండ్రులు మరో



ఇద్దరు ప్రయివేట్ టీచర్లను పెట్టి ప్రభు త్వ స్కూల్లో ఫీజులు కడుతున్నారు. పాఠశాలలో టీచర్ల కొరత ఉన్నదని జిల్లా విద్యాధికారికి 15సార్లు పిల్లల తల్లితండ్రులు పిర్యాదు చేసిన పట్టిం చుకోలేదు. చివరిగా పిల్లలే జిల్లా పాలనాదికారికి పిర్యాదు చేయడానికి కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి లో పిర్యాదు చేయడం జరిగింది. వెంటనే ఉపాధ్యాయుల కొరతను తీర్చాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు

**- కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి. ఐ.పి.యస్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కమీషనరేట్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ చర్యల దృష్ట్యా నియమ నిబంధనలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సంబంధిత ఏసీపీ ల నుంచి అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులను నిర్వహించక-హడదని తెలిపారు. అనుమతులు లేకుండా ఎటువంటి సభలు సమావేశాలు,ర్యాలీలు నిర్వహించకూడదని సంబంధిత అధికారుల నుండి అనుమతులు తప్పనిసరి అని తెలిపారు అనుమతుల కోసం దరఖాస్తు చేయడం ద్వారా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అట్టి కార్యక్రమానికి తగిన విధంగా పోలీసు శాఖ భద్రతాపరమైన చర్యలు చేపడు తుంది అన్నారు. ఈ చట్టం అమ లులో వుండగా ఇతరులను గాయపరిచే విధంగా ఉండే వస్తువులు, మారణాయుధాలను ధరించి సంచరించకూడదు. రోడ్లు, ప్రజలకు ఉపయోగపడే ఇతర స్థలాల్లో జనాన్ని సమీకరిం చకూడదు.



జన సంచారం మరియు అనుమతి పత్రాలలో పేర్కొన్నబడిన ప్రాంతాలలో మ్యూజిక్ లు, పాటలు, ప్రసంగాలు, రణగొణ ధ్వనులు చేయవద్దని కోరారు. ఈ ఉత్తర్వులు ఈనెల 31 వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని నగర పోలీస్ కమీషనర్ తెలిపారు.

# ప్రజావాణి ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించాలి

**- ప్రజావాణి ఫిర్యాదులు :33 - జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**



ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్ లత, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గౌతమ్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దరఖాస్తు దారుని సమస్య పై వచ్చే అర్జీలను ఆయా సంబందిత శాఖల అదికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకుని అర్జీ దారునికి తెలియజేయాలని అన్నారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 35 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డీవో లు , మధు సుధన్, ఎన్.శ్రీనివాస్, జివాకర్ , కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, డిఆర్డిఏ రఘు వరణ్, సంబందిత జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి' దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

**- కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



'ప్రజావాణి' దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి ప్రజావాణిలో ఫిర్యాదు చేసే దరఖాస్తులను.. నిర్లక్ష్యం చేయకుండా సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు లక్ష్మీ కిరణ్ (రెవెన్యూ), ప్రఫుల్ దేశాయ్(స్థానిక సంస్థలు), నగర పాలిక కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, శిక్షణ కలెక్టర్ అజయ్ యాదవ్ తో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించారు. ప్రజావాణికి మొత్తం 259 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో ప్రధానంగా భూ సమస్యల పరిష్కారానికి అధికంగా వచ్చాయి. అత్యధికంగా కరీంనగర్ నగరపాలికకు 24 దరఖాస్తులు, కరీంనగర్ ఆర్డిఓ కార్యాలయానికి 22, హుజురాబాద్ ఆర్డీవో కార్యాలయానికి 15, కరీంనగర్ రూరల్ తహేసీల్దార్ కార్యాలయానికి 17, జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయానికి 15 దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ మాట్లాడుతూ.. సీఎం ప్రజా దర్బార్ లాగిన్ లో ఉన్న అన్ని అర్జీలను పరిష్కరించాలని ఆదేశించారు. ఇప్పటి వరకు వచ్చిన పిటిషన్లు, పరిష్కరించిన వాటి వివరాల కాపీలను బుధవారం కార్యాల యానికి తీసుకురావాలని అన్ని మండలాల డిప్యూటీ తహసీల్దార్లకు సూచిం చారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, ఇబ్బంది పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే తో బాధితులకు సత్వర న్యాయం

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే గ్రీవెన్స్ డే కార్యక్రమంతో బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు కృషి చేస్తున్నామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఉదయం పదిగంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు జరిగిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ఎస్పీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన బాధితుల నుండి 18 ఫిర్యాదులు స్వీకరించి వాటిని పరిష్కరించే దిశగా అధికారులకు ఆదేశాలు జారి చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భూ తగాదాలు,ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించాలని అధికారులకు సూచించారు. గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందిస్తున్నామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య, పెగడపల్లి**

ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం కార్యకర్తల సమావేశం లో పాల్గొన్న ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ ప్రభుత్వం నెరవేరుస్తుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ ముందుకెళ్తుందని, విజయవంతంగా 2 లక్షల రూపాయల రుణమాఫీని పూర్తి



చేశామని,కొంత మందికి కొన్ని సాంకేతిక కారణాల వలన మాఫీ కాలేదని,కానీ వారికి త్వరలోనే రుణమాఫీ చేస్తామని అన్నారు.రైతులకు సంబంధించిన డబ్బులు సొసైటి వారు ఏం చేశారని అడిగినందుకు మా పైన సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని,రైతు భరోసా త్వరలోనే అమలు చేసి తీరుతామని, సంక్షేమ విషయంలో ప్రభుత్వం ఎక్కడ రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. ఈ నెల నాలుగున పెద్ద పల్లి లో నిర్వహించే యువ వికాస్ బహిరంగ సభలో ముఖ్యమంత్రి పాల్గొంటారని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తారని మండల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర రామా గౌడ్, ఒరుగల శ్రీనివాస్, కదారి తిరుపతి, విష్ణు ,చాట్ల భాస్కర్, ప్రశాంత్, రవి నాయక్, సింగ సాని స్వామి, మందపల్లి అంజయ్య, బండారి శ్రీనివాస్, సుధీర్ ,దీకొండ మహేందర్, ముంజ మధుకర్, బత్తిని శేఖర్, వంశీ రావు, దుర్గా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు 4 వ విడత రుణమాఫీ డబ్బులు విడుదల

## - పాలకుర్తి వ్యవసాయధికారి బండి ప్రమోద్ కుమార్

**సూర్య, సెంటినరీ కాలనీ**

4 వ విడత రుణమాఫీ డబ్బులను ప్రభుత్వం బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ లకు విడుదల చేసింది. వారం తర్వాత రుణమాఫీ డబ్బులు రైతుల లోన్ అకౌంట్లో జమవుతాయ ని పాలకుర్తి వ్యవసాయధికారి బండి ప్రమోద్ కుమార్ తెలిపారు. కావున లిస్ట్ లో పేరు వున్న రైతులు బ్యాంక్ లో డబ్బులు పడలేదని ఆందోళన పడవద్దని, మెయిన్ బ్రాంచ్ నుండి మీ బ్యాంక్ అకౌంట్ లోకి రుణ మాఫీ డబ్బులు వారం రోజుల తర్వాత జమ అవుతాయని, రేషన్ కార్డు లేని రైతు కుటుంబాలకు 4 వ విడతలో రుణ మాఫీ జరుగుతున్నని (వ్యవసాయ అధికారితో ఫోటో దిగిన రైతు కుటుంబాలవి), రేషన్ కార్డు లేక వ్యవసాయ అధికారితో ఫోటో దిగినటువంటి ఆ కుటుంబంలో అందరి మీద మొత్తం కలిపి రెండు లక్షల పైన వున్న రైతు కుటుంబాలకు ఈ విడతలో రుణమాఫీ జరగలేదని, త్వరలో జరుగుతుందని, ఫోటో దిగిన కానీ మాకు రుణమాఫీ జరగలేదు అని ఆందోళన చెందకుండా ఫ్యామిలీ మొత్తం భార్యాభర్తల మీద కలిపి 2 లక్షల పైన ఉన్నదేమో చూసుకోవాలని అన్నారు. 2 లక్షల పైన రుణం ఉన్న రైతు కుటుంబాలు..2 లక్షల పైన వున్న డబ్బులు ఎప్పుడు కట్టాలనేది మీకు గ్రూప్ ద్వారా తెలియజేస్తామని, రెండు లక్షల పైన ఉన్న రైతు కుటుంబాలకు 5వ విడతలో రుణమాఫీ జరుగుతుంద ని అన్నారు. 2 లక్షల లోపు వున్న బ్యాంక్ , ఆధార్ పేర్లు తప్పు పడిన రైతులు మరియు మీ పేర్ల లో వేరే తెలియని రైతుల పేర్లు మ్యాపింగ్ అయిన రైతు కుటుంబాలకు త్వరలో పేర్లు సరిచేసిన తర్వాత 5 వ విడతలో రుణమాఫీ జరుగుతుందని, కావున పేర్లు తప్పు పడిన రైతులు ఆందోళన చెందవద్దని విన్నవిస్తున్నామని తెలిపారు. రుణ మాఫీ సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు వ్యవసాయ శాఖ గ్రూప్ ల ద్వారా తెలియజేస్తామని తెలిపారు.

# కాంగ్రెస్ యువశక్తి బహిరంగ సభను విజయవంతం చేయాలి

## - కాంగ్రెస్ నాయకులు చొప్పరి సదానందం, దొడ్డ బాలాజీ.

**సూర్య, ముత్తారం**

యువశక్తి బహిరంగ సభను విజయవంతం చేయాలని ముత్తారం మండల కాంగ్రెస్ నాయకులు చొప్పరి సదానందం, దొడ్డ బాలాజీ కోరారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే యువశక్తి గళం బహిరంగ సభకు ముత్తారం మండలం నుంచి భారీ ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ముత్తారం మండల కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ లు మాట్లాడుతూ ఈ నెల 4 వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు యువశక్తి గళానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నారని, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మండలంలోని ప్రతి గ్రామం నుండి భారీ ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు తరలివచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, ముత్తారం పిఏసిఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోవిందుల పద్మ ఆనంద్, బీసీ సెల్ మండల అధ్యక్షులు కుమారస్వామి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు వాజిద్ పాషా, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గాదం శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బక్కతట్ల వినీత్, మాజీ సర్పంచులు తూటి రజిత రఫీ, పులిపాక నగేష్, వేల్పూరి సంపత్ రావు, వకులాభరాణి శంకర్, రాపెల్లి రామన్న, కోల విజయ్, బొల్నేని బుచ్చం రావు, గుడి కొండాల్ రెడ్డి, జితేందర్ యాదవ్, దాసరి చంద్రమౌళి, కుక్కల చందు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మహిళా సాధికారత కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం

## - మా ఊరి మహాలక్ష్మి ట్రస్టు సేవలు అభినందనీయం

## - చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం

**సూర్య, గంగాధర**

తెలంగాణరాష్ట్రంలో మహిళా సాధికారత సాధించాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం అవుతుందని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మండలం కొండయ్య పల్లి గ్రామంలో మా ఊరి మహాలక్ష్మి ట్రస్టు రేండ్ల శ్రీనివాస్ పద్మ ఆధ్వర్యంలో ఏడవ వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన ఫిక్స్ డిపాజిట్ బాండ్ల పంపిణీ కార్యక్రమానికి అతిథిగా హాజరయ్యారై మాట్లాడారు. గ్రామానికి చెందిన తుమ్మల హరెందర్ అనారోగ్యంతో చనిపోగా 10 వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ఫౌండర్ రేండ్ల శ్రీనివాస్ పద్మను ఎమ్మెల్యే అభినందించారు. పదిమంది ఆడపిల్లలకు 5 వేల చొప్పున డిపాజిట్ చేసిన బాండులను అందజేశారు. గ్రామంలో ఆడపిల్లలు జన్మిస్తే మా ఊరి మహాలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత ఏడు సంవత్సరాలుగా ఒక్కొక్కరికి ఐదు వేల చొప్పున ఫిక్స్ డిపాజిట్ లను చేస్తున్నట్లు తెలిపారు. మహిళ సాధికారత కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఎమ్మెల్యే అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 5వందల కి వంట గ్యాస్ సిలిండర్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. గృహాలకు 2వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్,వేముల భాస్కర్ జాగిరవు శ్రీనివాసరెడ్డి, సత్తు కనుకయ్య దుబ్బాసి బుచ్చయ్య, బూర్గు గంగన్న,రెండ్ల రాజిరెడ్డి,అట్ల రాజిరెడ్డి దోర్నాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎక్కటి రఘుపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం వల్బాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, ఉన్నత శిఖరాలకు ఎదగాలని ప్రణవ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గంగాడి తిరుపతిరెడ్డి, సాహెబ్ హుస్సేన్, జగన్ రెడ్డి, వీణవంక మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నను రాజుగా చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.

## - మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రైతన్నను రాజును చేయడమే కాం గ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు అన్నారు. రొంపి కుంట లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైనాల రాజు ఆధ్వర్యంలో చేశారు. ఈ సందర్భంగా వైనాల రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారం 6 పథకాలను అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ఇందులో భాగంగా రైతులకు సన్నరకం వడ్లకు క్వింటాలకు 500 రూపాయలు బోనస్ ఇవ్వడం జరుగుతోందని అన్నారు. అలాగే రైతుల కొరకు ఎన్నో పథకాలను ప్రవేశపెట్టడం జరుగుతుందని గత సర్కార్ హయాంలో క్వింటాల్కు నాలుగు కిలోల చొప్పున కట్ చేశారని ఆరోపించారు. మేనిఫెస్టో కమిటీ చైర్మన్గా శ్రీధర్ బాబు విజయం సాధించారని ఆయన మేనిఫెస్టోలో పెట్టినవన్నీ అమలు చేయడం జరిగిందని అన్నారు. ఈనెల 4న పెద్దపల్లిలో తలపెట్టిన యువశక్తి సభా కార్యక్రమానికి భారీ ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు ,తాజా మాజీ సర్పంచ్ కటకం రవీందర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కోల నరేందర్, సీనియర్ నాయకులు కటకం నారాయణ, కోలా నరసయ్య గౌడ్, అహ్మద్, చిందం సతీష్, గుండేటి శ్రీ మూర్తి, మాజీ ఉపసర్పంచ్ గుమ్మడి సతీష్, హెల్పర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కల్వచర్ల ఆదర్శ రైతు వేముల వెంకటేశ్వర్లుకు మిలియనీర్ పురస్కారం అవార్డు

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆదర్శ రైతుగా గుర్తింపబడి ఢిల్లీలోని పూసాలో జరిగిన కిసాన్ మేళాలో తెలంగాణ రాష్ట్రం నుండి ఎన్నికైనా 12 మందిలో పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల గ్రామ రైతు వేముల వెంకటేశ్వర్లు మిలియనీర్ పురస్కారం అవార్డు అందుకున్నారు. జాతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ, జాతీయ వ్యవసాయ మాసపత్రిక కృషి జాగరణ సంయుక్తంగా ప్రధానం చేసే మిలినీర్ పురస్కారాలకు తెలంగాణ రాష్ట్రం 12 మందిని ఎంపిక చేశారు. వీరిలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి ముగ్గురిని ఎంపిక చేయగా, పెద్దపెల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్లకు చెందిన వేముల వెంకటేశ్వర్లు ఎంపిక చేశారు. మూసా ధోరణి పద్ధతిలో పంటలు సాగు చేయకుండా విభిన్న పంటలను ఎంచుకుని సుమారు 18 ఎకరాల్లో అల్లం, ఉల్లి, డ్రాగన్ ఫ్రూట్, మహాగని, సరుగుడు, ఆయిల్ ఫామ్, వరి పంటలను సాగుచేసి, మిగిలిన రైతులకు ఆదర్శంగా నిలిచిన వేముల వెంకటేశ్వర్లు ఈ పురస్కారానికి ఎంపిక అయ్యారు. ఢిల్లీలోని పూసలో జరిగిన కార్యక్రమంలో జాతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ అధికారుల చేతుల మీదగా మెమోంటో అందుకున్నారు. జిల్లాలోని మొదటి ఆదర్శ రైతుగా ఎంపికైన వెంకటేశ్వర్లను పలువురు అభినందించారు.

# డిసెంబర్ 6న ఆర్జీ-2 సింగరేణి ఆధ్వర్యంలో దివ్యాంగుల దినోత్సవం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ–2 ఏరియా వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ %డ% గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 3వ తేదీన దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సిఇఆర్ క్లబ్ నందు డిసెంబర్ 6 తేదీన దివ్యాంగుల దినోత్సవం నిర్వహించనున్నట్లు డిజిఎం పర్సనల్ %డ% అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్ ఒక పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు బాల్ ఇన్ బాస్కెట్, పరుగుపందెం, మ్యూజికల్ చైర్, బాల్ త్రో, లాంగ్ జంప్ మొదలైన క్రీడలను నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై ఆటల పోటీల విజేతలకు బహుమతులను అందజేస్తారని తెలిపారు. ఆర్జీ 2 ఏరియా పరిధిలో పరిసర ప్రాంతాలు మరియు ఉద్యోగుల కుటుంబాలలో ఎవరైనా దివ్యాంగులు ఉన్నట్లైతే డిసెంబర్ 6న సిఇఆర్ క్లబ్ 8 ఇంక్లైన్ కాలనీ నందు ఉ.9.00 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమములో పాల్గొనే విధంగా చూడాలని వారు తెలిపారు.

# సైన్స్ అభివృద్ధి చెందితే మూఢనమ్మకాలు తొలగిపోతాయి

## - చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య కొత్తపల్లి**

స్థానిక కొత్తపల్లిలోని సెంట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో తేది 30-11-2024 నుండి నిర్వహిస్తున్న 52వ బాలల జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చొప్పదండి నియోజక వర్గ ఎమ్మెల్యే శ్రీ మేడిపల్లి సత్యం మాట్లాడారు. భారతదేశంలో మన వేదాలోనే శాస్త్రీయ జ్ఞానం ఉంది. ఆనాడు శస్త్ర చికిత్సలో సుశ్రుతుడు ప్రపంచంలోనే మొదటి వాడని అక్కడి నుండి సైన్స్ అనేది క్రమేణా రోజురోజుకు దశలవారీగా అభివృద్ధి చెందుతుందని నిప్పులు కనుగొన్న హెూమోసెఫియన్స్ నుంచి ఈరోజు కృత్రిమ మేధస్సు ద్వారా మరమనుషులను తయారు చేస్తూ సైన్స్ అనేది దినదినం అభివృద్ధి చెందుతుందని ఇంకా అడ్వాన్స్ గా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యుగంలోకి పరుగులు తీస్తున్నామని మనం ఈ దేశంలో మొట్టమొదటిసారిగా 1975 వ సంవత్సరంలో ఆర్యభట్ట ఉపగ్రహాన్ని మొట మొదటిసారిగా ప్రయోగించి ఈరోజు చంద్రయాన్ 1,2,3 దాకా పంపుచున్నామని ఇది మన దేశ ఔన్నత్యమని, ప్రపంచం అజ్ఞానంలో మగ్గినప్పుడు భారతదేశం ప్రపంచానికి వెలుగులు నింపిందని, వేల సంవత్సరాల క్రితమే భారతదేశం శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని ముందుకెళుతుందని కొత్త కొత్త ఆవిష్కరణలన్నింటికీ మూలం భారతదేశమేనని వారు తెలిపారు. సైన్స్ అభివృద్ధి చెందితే మూఢనమ్మకాలు తొలగిపోతాయని ప్రతి ఇల్లు ప్రతి కుటుంబం శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించుకొని భారతీయ సంస్కృతిని కాపాడుకోవాలని వారు




తెలిపారు. ఈ రోజు మన ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అందుకే నైపుణ్య శిక్షణ కేంద్రాల పేరిట స్కిల్ యూనివర్సిటీలకు ప్రాధాన్యత ఇస్తున్నామని విద్యకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చే ప్రభుత్వం ఇదేనని వారు తెలిపారు. జిల్లా అదనపు పాలనాధికారి ప్రఫుల్దేశాయ్, ఐ.ఏ.ఎస్. మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అవలంబించుకొని నూతన ఆవిష్కరణల వైపు వాళ్ళ మేధస్సును వినియోగించాలని ,సైన్స్ అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని వారు తెలిపారు. సాంప్రదాయ శాస్త్రీయ విజ్ఞానం నుండి ఆధునిక శాస్త్రీయ విజ్ఞానం వైపు మన ఆలోచనలు సాగాలని అప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని వారు తెలిపారు విద్యార్థులు ఒకసారి వైఫల్యం చెందినంత మాత్రాన నిరుత్సాహ పడకూడదని మరింత ఉత్సాహంతో తిరిగి ప్రయత్నించి నూతన ఆవిష్కరణలు చేపట్టాలని వారు తెలిపారు ఇందుకోసం సమస్యను గుర్తించడం అందుకు అనుగుణమైన పరిష్కారాలు చూడడం లేదా తామే పరిష్కారం కనుగొనడం అనే విధంగా శాస్త్రీయ ఆలోచనలు సాగాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ శ్రీ అజయ్ యాదవ్,ఐ.ఎ.ఎస్., జిల్లా విద్యాధికారి సి.హెచ్. వి.ఎస్.జనార్ధన్ రావు, జిల్లా సైన్స్ అధికారి చాడ జయపాల్ రెడ్డి, డి.సి.ఇ.బి సెక్రటరీ మారం స్వదేశీ కుమార్, మహ్మద్అజీం, భగవంతయ్య, ఏనుగు ప్రభాకర్ రావు , మిల్కూరీ శ్రీనివాస్, గాజుల రవీందర్,నంది శ్రీనివాస్, కె.ఎస్.అనంతాచార్య తదితరులు పాల్గొన్నారు. తదనంతరం ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొని రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరిగింది. జిల్లా సైన్స్ వేములో జూనియర్స్ విభాగంలో ప్రథమ స్థానంలో ఏడు మంది విద్యార్థులను ద్వితీయ స్థానంలో ఏడు మంది విద్యార్థులను అలాగే సీనియర్స్ విభాగంలో ప్రథమ స్థానంలో ఏడు మంది విద్యార్థులను తృతీయ స్థానంలో ఏడు మంది విద్యార్థులను ఎంపిక చేయడం జరిగింది. అలాగే ఈ రెండు విభాగాల నుండి తృతీయ స్థానానికి కూడా 14 మంది విద్యార్థులను ఎంపిక చేయడం జరిగింది. అంతేకాకుండా 12 వ ఇన్స్పైర్ అవార్డ్స్ మనక్ 2023-24 కోసం 13 మంది విద్యార్థులను ఎంపిక చేయడం జరిగింది. సైన్స్ ఫెయిర్ జూనియర్స్ మరియు సీనియర్స్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచిన 7o7 విద్యార్థులను రాష్ట్రస్థాయి ప్రదర్శనకు పంపించడం జరుగుతుంది. అలాగే ఇన్స్పైర్ మనక్‌లో ఎన్నిక కాబడిన 13 మంది విద్యార్థులను రాష్ట్రస్థాయికి పంపించడం జరుగుతుంది. ఈ మూడు రోజుల కార్యక్రమాన్ని వివిధ ప్రాంతాల నుండి 77 పాఠశాలలకు చెందిన 6860 మంది విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపా ద్యాయులు, పురప్రజలు సందర్శించడం జరిగింది. కార్యక్రమ ముగింపు ఉత్సవంలో సెయింట్ జార్జ్ పాఠశాలలు మరియు బాలభవన్ విద్యార్థుల నృత్యాలు అతిథులను ఎంత గానో అలరించాయి.

# నిరుద్యోగ యువతకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నాం

## - యువ వికాస బహిరంగ సభను విజయవంతం చేయాలి
## - ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని ఇప్పటికే 52 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని గ్రూప్ 4 తో పాటు వివిధ పోటీ పరీక్షలలో ఉద్యోగాలు సాధించిన 9200 మందికి ఉద్యోగ నియామక పత్రాలను నాలుగో తేదీన పెద్దపల్లిలో జరిగే యువ వికాస బహిరంగ సభలో అందజేయనున్నట్లు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. సోమవారం పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాలుగో తేదీన పెద్దపల్లి లో నిర్వహించే నిరుద్యోగ విజయోత్సవ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతున్న నేపథ్యంలో భారీ సంఖ్యలో ప్రజలు తరలి రావాలని పిలుపునిచ్చారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కాంగ్రెస్



ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందని తెలిపారు. పదేళ్లు అధికారంలో ఉండి రైతులను, నిరుద్యోగులను పట్టించుకోని బిఆర్ఎస్ పార్టీ ఇప్పుడు రైతులపై కపట ప్రేమ చూపిస్తూ కొత్త డ్రామా ఆడుతుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన పది నెలల లోపే ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు వెళ్తుంటే అది చూసి తట్టుకోలేని బిఆర్ఎస్ పార్టీ తప్పుడు ప్రచారాలతో రైతులను మోసం చేస్తుందని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఔటర్ రింగ్ రోడ్డు అమ్ముకొని రుణమాఫీ చేస్తే అది వడ్డీకి కూడా సరిపోలేదు ఏడు విడుతలలో కనీసం యాభై శాతం మందికైనా రుణమాఫీ చేయలేదని, మాఫీ చేసిన వారికి తిరిగి బ్యాంకులు రుణాలు ఇవ్వలేదని తెలిపారు. రైతు రుణమాఫీ పై జిల్లాలో ఏ గ్రామానికి లో అయినా బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఊరు, తేదీ ఖరారు చేస్తే తాను తప్పకుండా వస్తానని అన్నారు. రైతులకు సన్న వడ్లు పెట్టమని 500 రూపాయలు బోనస్ ఇస్తామని బోగస్ మాటలు చెప్పి వడ్లను కటింగ్ పెట్టిన బిఆర్ఎస్ పార్టీ ఇప్పుడు రైతులపై మొసలి కన్నీరు కారుస్తుందినీ ఎద్దేవా చేశారు. రైతును రాజు చేసేది కాంగ్రెస్ పార్టీ అని రైతులకు అన్ని విధాలుగా కాంగ్రెస్ పార్టీ అండగా ఉండి ఆదుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని కాపాడుకుందాం

## - ప్రపంచ పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ
## - పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ప్రపంచ పర్యావరణ వారోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రపంచ పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ నిర్వహించారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అడిషనల్ కలెక్టర్లు బిఎస్ లత రెవెన్యూ, గౌతంరెడ్డి లోకల్ బాడీ, జగిత్యాల కోరుట్ల మెట్పల్లి ఆర్డీవోలు జిల్లా అధికారుల అధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ వారోత్సవం గురించిన ప్రతిజ్ఞ చేయడం జరిగింది.



మన పర్యావరణం, పరిశుభ్రమైన మరియు ఆరోగ్యకరమైన ప్రపంచం అవసరమని అర్థం చేసుకోవడం సకల జీవరాశుల శ్రేయస్సు కోసం, అవసరమైన చర్యలను అనుసరిస్తానని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తామని, పునర్వినియోగం, రీసైక్లింగ్‌ను ప్రోత్సహిస్తూ, నీటిని జాగ్రత్తగా, పొదుపుగా వినియోగిస్తూ, ఎనర్జీ ఎఫిషియెన్సీ ఉత్పత్తులను వాడటం ద్వారా విద్యుత్‌ని ఆదా చేస్తు, నడక, సైక్లింగ్, ప్రజా రవాణాకు ప్రాధాన్యత ఇస్తామని, ఇల్లు, తోటలలో హానికరమైన రసాయనాలను ఉపయోగించమని, పరిశుభ్రత కార్యక్రమాలు, చెట్లు నాటడం చర్యల ద్వారా పర్యావరణ ప్రచారాల్లో పాల్గొంటామని ప్రతిజ్ఞా చేయడం జరిగింది. పాఠశాలలు, కళాశాలల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రతిజ్ఞ చేయడం జరిగింది. డా. అర్చన యన్.సి.డి. ప్రోగ్రాం అధికారి గొల్లపల్లి రోడ్ లో ఉన్న క్రషర్ పాయింట్ లో పనిచేసే వారికి గాలి కాలుష్యం గూర్చి అవగాహణ కల్పించి, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది.

# జిల్లాలో మైత్రి ట్రాన్స్ జెండర్ క్లినిక్ ప్రారంభం

**సూర్య జగిత్యాల**



ట్రాన్స్ జెండర్‌లకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం 33 జిల్లాలో మైత్రి ట్రాన్స్ క్లినిక్‌లను ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీనిని వర్చువల్‌గా ప్రారంభించారు. దీనిలో భాగంగా జగిత్యాల జిల్లాలోని మాత శిశు ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక క్లినిక్ ను జిల్లా అధికారులు సోమవారం ప్రారంభించారు. ఈ క్లినిక్ ల ద్వారా ఆరోగ్య ఆరోగ్యేతర సేవలపై కౌన్సిలింగ్, లింగ ఆధారిత సేవలు, సాధారణ ఆరోగ్య సేవలు, లైంగికంగా సంక్రమించే వ్యాధులకు చికిత్స, సామాజిక అర్హత సేవలు, ఇతర క్లినిక్ / ల్యాబ్ సమాచారం సేవలను ట్రాన్స్ జెండర్లకు అందిస్తారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ అధి కారి డా. నరేష్, మాత శిశు ఆరోగ్య కేంద్రం సూపరిండెంట్ రాములు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ట్రాన్స్ జెండర్ లకు వైద్య సేవలు అందించడానికి ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ట్రాన్స్ జెండర్ లపై ఎలాంటి వివక్ష లేకుండా వారు సమాజంలో అన్ని అభివృద్ధి ఫలాలు పొందాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమంలో చేపట్టినట్లు తెలిపారు. ట్రాన్సె జెండర్ లకు ప్రభుత్వ ఆర్థిక పునరావాస పథకం కింద నాన్ బ్యాంక్ లింకేజి కింద 100 శాతం సబ్సిడీ కింద 50,000 రూపాయలు బ్యాంక్ లింకేజి ద్వారా 80% సబ్సిడీతో 1 లక్ష రూపాయలు, 70% సబ్సిడీతో 2 లక్షల రూపాయలు అందించడం జరుగుతుందని చెప్పారు.స్వయం ఉపాధి పథకాలపై అవగాహన కల్పిస్తారు. ట్రాన్స్ జెండర్ లకు ఏదైనా సమస్యలు వచ్చినప్పుడు హెల్ప్ లైన్ నెంబర్ 155326 సంప్రదించగలరని అన్నారు.

# అంత్యక్రియల చార్జీల పెంపునకు ఉత్తర్వులు

**సూర్య జగిత్యాల**

ప్రభుత్వ ఉద్యోగులు,పెన్షనర్లు మరణిస్తే ప్రభుత్వం ఇస్తున్న అంత్యక్రియల ఖర్చులను రూ.20 వేల నుంచి రూ.30 వేలకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం జీ.ఓ.ఎమ్మెస్.నెంబర్.247 ద్వారా సోమవారం ఉత్తర్వులు జారీచేసిందని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తెలిపారు.మొదటి పే రివిజన్ కమిషన్ సిఫార్సుల మేరకు ఈ ఉత్తర్వులను గత ప్రభుత్వం పదేళ్లు అయినా జారీ చేయలేదని, ప్రస్తుత ప్రభుత్వం అంత్యక్రియల ఖర్చులు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల తమ అసోసియేషన్ తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# కొడిమ్యాల మండలంలో 4867 మంది రైతులకు 41:12 కోట్ల రైతు రుణ మాఫీ ఎంఎవో జ్యోతి

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల వ్యవసాయ శాఖ అధికారిణి పర్లపల్లి జ్యోతి సూర్య పత్రికతో ప్రత్యేకంగా మాట్లాడారు ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ప్రత్యేకంగా చేపట్టిన రెండు( 2) లక్షల రుణ మాఫీ దిగ్విజయంగా పూర్తి అవుతుంది అని చెప్పారు. ఇప్పటి వరకు కొడిమ్యాల మండలం లోని 4867 మంది రైతులకు 41:12 కోట్ల రూపాయల రైతు రుణ మాఫీ జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు రెండు లక్షల రూపాయల లోపు రుణం ఉన్న రైతులకు దాదాపుగా పూర్తి అయ్యింది అని అన్నారు. రెండు లక్షల రూపాయల పైన రుణం ఉన్న రైతులకు, కొంత మంది రెండు లక్షల లోపు రుణం ఉన్న రైతులకు కొన్ని సాంకేతిక తప్పిదాలు ఉన్న రైతులకు అందరికి రుణ మాఫీ త్వరలోనే పూర్తి అవుతుంది అని చెప్పారు. కొంత మంది రెండు లక్షల లోపు రుణం ఉన్న రైతులకు సంబంధించిన సాంకేతిక తప్పిదాలను గుర్తించి ప్రభుత్వానికి పంపించాం వీరితో పాటు రెండు లక్షల రూపాయల పైన రుణం ఉన్న రైతులకు అందరికి రైతు రుణ మాఫీ జరుగుతుంది రైతులు ఎవరు కూడా అధైర పడవద్దు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అర్హులైన రైతులందరికి త్వరలో రైతు రుణ మాఫీ జరుగుతుంది అని కొడిమ్యాల మండల వ్యవసాయ శాఖ అధికారిణి పర్లపల్లి జ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో లు గ్రీష్మ, శ్రీలత, రాజేష్, పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జెడ్పి చైర్మన్

**సూర్య సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం సింగిరెడ్డి పల్లె గ్రామంలో మాజీ సర్పంచ్ జంగిటి రాజయ్య తల్లి కౌసల్య ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పెద్దపల్లి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధు పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు.

# సంబరాల పేరుతో ప్రజలను ఆగం చేస్తుండ్లు

- సంక్రాంతికిస్తమని ముందే రైతు సంబరాలు చేసిండ్లు
- లీడర్లను నిలదీస్తనే పథకాలు వస్తయని ప్రజలు బావిస్తాండ్లు
- ప్రభుత్వంపై నమ్మకం సన్నగిల్లేలా పరిపాలన సాగుతోంది
- అండగా ఉంటరనే బీఆర్ఎస్ పార్టీపై ప్రజల్లో విశ్వాసం ఉంది
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

సూర్య, సెంటినరీ కాలనీ



రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏడాది కాలంలో అన్ని చేశామంటూ మరోసారి సంబరాల పేరుతో ప్రజలను ఆగం చేస్తుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. కాంగ్రెస్ ప్రజా వంచన దినాల్లో బాగంగా సోమవారం రామగిరి మండలంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ సర్కార్ అన్ని రంగాల్లో విఫలం అయిందని, ఏ వర్గానికి మేలు చేయకుండా కేవలం గొప్పలు చెప్పుకోవడానికే పరిమితం అయిందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలను మోసం చేసేలా 420 హామీలను తయారు చేసిన మంథని ఎమ్మెల్యే గతంలో ఐదు సార్లు మంథని ప్రజలను మోసం చేశారని, ఈసారి ఏకంగా రాష్ట్ర ప్రజలను మోసం చేశారని ఆయన విమర్శించారు. రైతులకు రుణమాఫీ, రైతుభరోసా పేరుతో దగా చేసిన రేవంత్ సర్కార్ సంక్రాంతికి రైతు భరోసా ఇస్తామంటూ ముందస్తుగా రైతు సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికే రెండు సార్లు రైతు భరోసా ఇవ్వకుండా ఎగ్గొట్టిన ఘనత రేవంత్ సర్కార్‌కే దక్కుతుందన్నారు. ఈనెల 4న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పెద్దపల్లి జిల్లాకు వస్తున్నారని, యువకుల పేరుతో నిర్వహించే సభకు హాజరు కానున్నారని, అయితే యువతకు, విద్యార్థులకు ఏం చేశారో సమాధానం చెప్పాలన్నారు. విద్యాభరోసా కింద ఐదు లక్షల రూపాయల కార్డులు ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు ఐదు రూపాయాలు కూడా ఇవ్వలేదని అన్నారు. రాష్ట్రంలో ఏ వర్గాన్ని వదలిపెట్టలేదని, రైతులను, యువకులు, విద్యార్థులను, మహిళలను, ఆడబిడ్డలను అందరిని పథకాల పేరుతు దగా చేశారన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తే వాటికి సంబంధించిన ఆర్డర్ కాపీలు ఇచ్చి మేమే ఉద్యోగాలు ఇచ్చామంటూ గొప్పలు చెప్పుకుంటున్నారని ఆయన విమర్శించారు. ప్రభుత్వ పాలనపై ప్రజల్లో నమ్మకం పోయిందని, ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును తెలుసుకున్న ప్రజలకు బీఆర్ఎస్ పార్టీనే మాకు అండగా నిలుస్తుందని విశ్వాసంతో తమ వద్దకు వస్తున్నారని ఆయన అన్నారు. లీడర్లను నిలదీస్తనే పథకాలు అందుతాయనే బావన ప్రజల్లో మొదలైందని, ఇప్పటి వరకు చరిత్రలో జరుగని రీతిలో నిర్మల్, లగచర్ల సంఘటనలు జరిగాయని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించే రోజులు దగ్గర పడ్డాయని, ఈ క్రమంలో కాంగ్రెస ప్రజావంచన దినాలను నిర్వహించడం జరుగుతోందని ఆయన ఈసందర్బంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, రైతుబంధు అధ్యక్షుడు మేదరవేన కుమార్ యాదవ్, బీఆరెస్ పట్టణ అధ్యక్షుడు కాపురవేన భాస్కర్, మాజీ వైస్ ఎంపీపీ కాపురవేన శ్రీదేవి, నాయకులు స్థాలిన్, అశోక్, మేదగొని రాజన్న, బుద్దె ఉదయ్, కుమారస్వామి, మైదం కుమార్, బుర్ర శంకర్, మైదం స్వప్న, కొండవేన ప్రభాకర్, వేగోలపు శ్రీనివాస్, కొండవేన సుధాకర్, గద్దల శంకర్, జాపతి శేఖర్, కలవేన సదానందం, బాద్రపు ప్రశాంత్, మట్ట రాజు, ఆసం తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో ప్రభుత్వ ఉపాధ్యాయులను నియమించాలి

- ఆదివాసి దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర వేణు

సూర్య, రాయికల్

గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో ప్రభుత్వ ఉపాధ్యాయులను యుద్ధ ప్రాతిపదికన నియమించాలని ఆదివాసి దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కురిసెంగ వేణు అన్నారు.పత్రిక ప్రకటనలో వివరాలు తెలుపుతూ జగిత్యాల జిల్లా మారుమూల మండలాలలోని గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో ప్రభుత్వ ఉపాధ్యాయులను యుద్ధ ప్రాతిపదికన నియమించాలని,జగిత్యాల జిల్లా ఏర్పడి దాదాపు 10 సంవత్సరాలు గడుస్తున్నా గిరిజన ఆశ్రమ వసతి గృహాల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నది అన్నట్లు ఉందని ఆయన అన్నారు. ఒకవైపు ప్రభుత్వము మారి కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం వచ్చి సంవత్సరం గడిచి సంబరాలు జరుపుతున్నప్పటికిని జిల్లా గిరిజన సంక్షేమశాఖ పరిస్థితి అంతంతమాత్రంగానే ఉన్నదని,మొత్తం ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండే కార్యకలాపాలు జరుపుతూ జగిత్యాల జిల్లాలో సంపూర్ణ గిరిజన సంక్షేమశాఖ అధికారి గాని సెక్షన్ గాని పూర్తిగా లేకపోవడం శోచనీయం అన్నారు.జగిత్యాల జిల్లాలో గోండు గూడెంలను ఆనుకొని 1975లో ప్రారంభం కాబడిన ఆశ్రమ పాఠశాలల్లో ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగులు లేక, జిల్లా మొత్తానికి ఇద్దరే ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉండి రాయికల్ మండలంలోని జగన్నాథ్పూర్ ఆశ్రమ పాఠశాల మరియు బీర్పూర్ మండలంలోని చిత్రవేణిగూడెం, మంగేళ ఆశ్రమ పాఠశాలల్లో సి.ఆర్.టి.లు మాత్రమే విద్యాబోధన చేస్తున్నారు అన్నారు. మొన్నటి డిఎస్సీ ఎంపికలో గిరిజన సంక్షేమశాఖకు పరిపూర్ణ ఉపాధ్యాయులను ఉంచకపోగా ఉన్న ఇద్దరికి ఒకరికి రెండు హాస్టళ్ల ఇంచార్జి ఇవ్వడమంటే బీర్పూర్ మండలం చిత్రవేణిగూడెం నుండి రాయికల్ మండలంలోని ద్వీపకల్ప గ్రామమైన జగన్నాథ్పూర్ ఆశ్రమ పాఠశాల వార్డెన్కు ఇంచార్జి ఇవ్వడం వ్యయ ప్రయాసలకు ఓర్చి వారు విధులు నిర్వహిస్తున్నారన్నారు.కాగా ప్రక్కన గల ఖానాపూర్ నియోజకవర్గం చెందిన వెడమ బొజ్జు ఆదివాసీ ఎమ్మెల్యే దృష్టికి ఆదివాసీ గోండు ప్రజలు తీసుకెళ్ళగా వారు తెలంగాణ కమీషనర్కు లేఖలు వ్రాయడం జరిగిందని, కానీ స్థానిక ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నప్పటికిని అట్టి ఆశ్రమ పాఠశాలల పరిస్థితిని గమనించి ఉపాధ్యాయులను కేటాయించవలసి ఉండగా ఆదిలాబాద్ జిల్లాలో అధికంగా నియమితులైన కొందరు ఉపాధ్యాయులు డిప్యుటేషన్పై కూడా ఈ జిల్లాలోని ఈ పాఠశాలలకు రావడానికి సుముఖంగా ఉన్నప్పటికిని ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదు అన్నారు.ఇకనైన గిరిజన సంక్షేమ శాఖపై ప్రత్యేక శ్రద్ధ వహించి పూర్తి సిబ్బందితో కూడిన కార్యాలయంను నిర్వహిస్తూ ఈ గిరిజన గ్రామాల్లో మౌళిక వసతులపై దృష్టి సారించాలని విన్నవిస్తున్నాము అన్నారు.

## విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన సందర్శన

సూర్య - మానకొండూర్

వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల నైపుణ్యాలను పెంచుతాయని చాణక్య హై స్కూల్ కరస్పాండెంట్ ఆడెపు రవీందర్ తెలిపారు.కరీంనగర్ లోని కొత్తపెల్లి సెయింట్ జార్జ్ స్కూల్లో జరుగుతున్న 52వ రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన 2024-25ను మానకొండూరు మండల కేంద్రానికి చెందిన చాణక్య హై స్కూల్ విద్యార్థులు సోమవారం సందర్శించారు. వైజ్ఞానిక ప్రదర్శనలో వివిధ రకాలైన ఎగ్జిబిట్స్ ను పరిశీలించారు.అనంతరం పాఠశాల కరస్పాండెంట్ ఆడెపు రవీందర్ మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శనలు తిలకించడం వల్ల విద్యార్థులలో సృజనాత్మకత పెరిగి నైపుణ్యం అభివృద్ధి చెంది కొత్త పరికరాలను తయారు చేసే నేర్పు ఏర్పడుతుందన్నారు.విద్యార్థుల్లో శాస్త్ర, సాంకేతిక విజ్ఞానంపై అవగాహన కల్పించేందుకు వైజ్ఞానిక ప్రదర్శన సందర్శనలు పిల్లలకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులతో పాటు సైన్స్ టీచర్ స్వప్న, సుజాత, గణిత టీచర్ మనోహర్ ఉన్నారు.

## ప్రజా పాలన విజయోత్సవాలు

సూర్య తంగళ్లపల్లి



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా రుణమాఫీ అయిన రైతులతో కలిసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డిలకు రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## మేడిపల్లి భూములు ఇచ్చేది లేదు...

- ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు
- తేల్చి చెప్పిన రైతులు

సూర్య, సెంటినరీ కాలనీ



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని మేడిపల్లి శివారులోని భూములను ఇండస్ట్రియల్ పార్కు కోసం భూ సేకరణ నిలిపివేయాలని డిమాండ్ చేస్తు సోమవారం పెద్దపల్లి ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.ఈ మధ్య కాలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కోసం మేడిపల్లి శివారులో గల భూములను సేకరించడానికి ఒక జీ.ఓ విడుదల చేయడం జరిగింది. కానీ మా యొక్క భూములను ఇవ్వడానికి మేము సిద్ధంగా లేము. ఈ చర్యకి మేమందరం వ్యతిరేకం. గతంలో కూడా కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటు కోసం మా యొక్క మేడిపల్లి శివారులో గల దళితులు సాగు చేస్తున్న సుమారు 170 ఎకరాల భూములను ప్రభుత్వం తీసుకోవడం జరిగింది. ఇప్పుడు ఉన్న ఈ యొక్క భూములను కూడా తీసుకోవడం వలన మా యొక్క గ్రామంలో మూగజీవుల, రైతుల మనుగడ కోల్పోవడం జరుగుతుంది. కావున మీ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించుకునే విషయం ఏమనగా ఈ యొక్క భూ సేకరణను నిలిపివేయాలని విన్నవించుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు, నాయకులు కొండు లక్ష్మణ్, బాద్రాపు కృష్ణమూర్తి, బర్ల వెంకన్న, బాద్రాపు రంగయ్య, బర్ల రాంనరెందర్, పానుగంటి ప్రశాంత్, సాగర్ల తిరుపతి, బాద్రాపు శ్రీనివాస్, దాసరి మల్లి, జక్కుల మహేష్, చిదురాల శివ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌ను ఎదుర్కోలేకే అనుచరులపై అక్రమ కేసులు

సూర్య తంగళ్ళపల్లి



కేటీఆర్‌ను ప్రత్యక్షంగా ఎదుర్కోలేకే వారి అనుచరులపై అక్రమ కేసులు బనాయించి జైలు పాలు చేస్తున్నారని జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు ఆరోపించారు. తంగళ్ళపల్లి ఫ్రెండ్స్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్ల మధు మాట్లాడుతూ దీక్ష దివాస్ సిరిసిల్లలో విజయవంతమైనదనీ దీనిని జీర్ణించుకోలేక కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి కేటీఆర్ అనుచరులపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపిస్తున్నాడని ఆరోపించారు. ఇప్పుడు కొత్తగా క్రషర్లు పెట్టడం లేదని 2009 నుండి బొల్లి రామ్మోహన్ కు క్రషర్లు ఉన్నాయని అన్నారు. కేటీఆర్ కు దగ్గర ఉంటుండని,పద్మశాలి ముద్దు బిడ్డకు మంచి పేరు వస్తుందని ఓర్వలేక పోతున్నారని మాట్ల మధు అన్నారు.చట్టం ఎవరికి చుట్టం కాదనీ ఆధారాలు మా వద్ద ఉన్నవి త్వరలోనే బయటికి రావడం జరుగుతుందని తెలిపారు. ఎస్సీ, బీసీలపై ఇష్టమొచ్చినట్టు కేకే మహేందర్ రెడ్డి మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

## ఘనంగా బిజెపి నియోజకవర్గ ఇంచార్జి జన్మ దిన వేడుకలు

సూర్య - కథలాపూర్



మండల కేంద్రంలో సోమవారం బిజెపి వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి డా: చెన్నమనేని వికాస్ రావు జన్మ దిన వేడుకలను బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేకును కట్ చేసి వికాస్ రావు కు జన్మ దిన శుభాకాంక్షలు చెప్పి స్వీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కంటె సత్యనారా యణ, ప్రధాన కార్యదర్శి గంద్ర విజయ్ రావు,రాచమడుగు వెంకటేశ్వర రావు, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మల్యాల మారుతి, బద్రి సత్యం, కథలపురం మహేష్, జిల్ల సత్యనారాయణ, పాలెపు నరేష్, రాజిరెడ్డి, ప్రమోద్, ప్రణీత్, శ్రీకాంత్, అనుదీప్, దీపక్, శ్రావణ్, మణికంత, హర్షిత్, పెద్ద రాజేష్, మీన్ రెడ్డి,చిన్నరాజేశ్, వెంకటేష్, గణేష్,జలందర్ రెడ్డి, రమేష్ రెడ్డి, గంగ మల్లయ్య, శాంతారం, కల్లెడ ప్రసాద్, శివ, రాజేష్ తదితరులు ఉన్నారు.

# సింగరేణి కార్మికుల సొంతింటి కల, పెర్క్ పై ఇన్కమ్ టాక్స్ రద్దుకు కృషి

## - సీఎం సభను విజయవంతం చేయండి
## - రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్, ఐఎన్ టీయుసీ నేత బి. జనక్ ప్రసాద్

**సూర్య-గోదావరిఖని**



సింగరేణి కాలరీస్ లో పనిచేస్తున్న కార్మికుల చిరకాల వాంఛ అయిన సొంత ఇంటి కల, పెర్క్ పై ఇన్కమ్ టాక్స్ రద్దుకు ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్, ఐఎన్ టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ హామీ ఇచ్చారు. ఈ మేరకు సోమవారం ఇక్కడి జిడికె-11 బొగ్గు గని ఆవరణలో జరిగిన గేట్ మీటింగ్ లో ఆయన పాల్గొని మాట్లాడారు. సొంత ఇంటి కల కోసం అనేక ఏండ్లుగా కార్మికులు ఎదురుచూస్తున్నారని, కార్మికులు వారి సాధారణ వేతనం, ప్రామాణిక ప్రయోజనాలతో పాటు పొందే అదనపు ప్రయోజనాలు పెర్క్ ఆదాయపు పన్ను రద్దుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పెద్దలతో అవసరమైతే పోట్లాడి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. తెలంగాణ లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక ఏడాది కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను చేపట్టడం జరిగింది అని వివరించారు. సింగరేణి కార్మికుల కృషి వల్ల ఎన్నడూ లేని విధంగా అత్యధిక బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదక సాధించి లాభాలు ఆర్జించడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కూడా సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే పెండింగ్ లో ఉన్న డిపెండెంట్ ఉద్యోగుల వయోపరిమితి 35 నుంచి 40 ఏళ్ల పెంపు, రామగుండంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, 800 మెగా వాట్ల పవర్ ప్లాంట్, ఒడిసా లో నైని ప్రాజెక్టు నిర్మాణం, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ల ఏర్పాటు, కోటి రూపాయల ప్రమాద భీమా, ప్రైవేట్ కంపెనీలలో స్థానికులకే 80 శాతం ఉద్యోగాలు, సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణం, బీసీ లైజనింగ్ ఆఫీసర్ నియామకం వంటి అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని వివరించారు. సింగరేణి కార్మికులకు గతంలో కన్నా ఎక్కువగా రూ.796 కోట్లు లాభాలు ఇవ్వటం తో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కృషి ఫలితంగా కాంట్రాక్టు కార్మికులకి కూడా లాభాల లో నుండి రూ.5,000 కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానిదేనని అన్నారు. భవిష్యత్ లో రామగుండం లో 1000 క్వార్టర్లు తో గేటెడ్ కమ్యూనిటీ తరహా నిర్మాణాలు చేపడతామని జనక్ ప్రసాద్ హామీ ఇచ్చారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిరుద్యోగ యువతతో జరిగేటటువంటి విజయోత్సవ సభలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఇతర ప్రభుత్వ పెద్దలు పాల్గొంటున్న సందర్భంగా జరగబోయే సభకు సింగరేణి కార్మికులు పెద్ద మొత్తంలో హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్ టియుసి) ఆర్జీ-1 వైస్ ప్రెసిడెంట్ సదానందం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు ఎన్.నరసింహా రెడ్డి, పి.ధర్మపురి జనరల్ సెక్రటరీలు వంగ లక్ష్మీపతి గౌడ్, వికాస్ కుమార్ యాదవ్, జిల్లా అధ్యక్షులు వడ్డేపల్లి దాస్, నాయకులు కాల్వ లింగస్వామి, గడ్డం కృష్ణ, బత్తుల పోచయ్య, మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ పోతరబోయిన సమ్మయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బకాయిలను చెల్లించిన తరువాతే సర్వేలు చేయించాలి

**సూర్య, సిరిసిల్ల టౌన్**



ఆశాలకు గతంలో చేసిన లెప్రసి, పల్స్ పోలియో, ఇతర సర్వేలకు సంబంధించిన పెండింగ్ డబ్బులు చెల్లించిన తర్వాతనే కొత్త సర్వేలు చేయించాలని ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారికి వినతి పత్రం ఇచ్చారు.పాత సర్వేలకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని ఆశ వర్కర్లు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ,ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బదవేని మంజుల మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో అనేక సంవత్సరాలుగా ఆరోగ్య కార్యకర్తలుగా పని చేస్తూ సేవలందిస్తూ అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్న ఆశా వర్కర్లతో ప్రభుత్వం,అధికారులు అదనపు పనులు,సర్వేలు చేయిస్తూ పని భారం మోపుతున్నారని మండిపడ్డారు.గతంలో చేసిన 2 సంవత్సరాలకు సంబంధించిన లేప్రసి,పల్స్ పోలియో,ఇతర సర్వేలకు సంబంధించిన పెండింగ్ డబ్బులను ఇవ్వకుండా మళ్లీ సర్వేలు చేయాలని చెప్తున్నారన్నారు.ఆశాలకు రావలసిన సర్వేలకు సంబంధించి పెండింగ్ డబ్బుల గురించి వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ను అడిగితే జిల్లాలకు పంపించామని, జిల్లాలోని అధికారులను అడిగితే రాలేదని, కమిషనర్ ఆఫీస్ నుంచి సర్క్యులర్ కాపీ తీసుకొచ్చి చూపించిన మాకు డబ్బులు ఇవ్వకుండా అధికారులే ద్వంద వైఖరి వహిస్తూ ఆశలను అయోమయానికి గురి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి,యూనియన్ జిల్లా కార్యదర్శి జయశీల, చంద్రకళ, కస్తూరి, గీత, శాంత, లావణ్య, చంద్రకళ, వరలక్ష్మి, ఆశాస్ వర్కర్లు పాల్గొన్నారు.



## పదిలో మంచి ఫలితాలు సాధించాలి

**- ఆర్జెడి సత్యనారాయణ రెడ్డి**

**సూర్య, హుజురాబాద్**



రాబోయే 10వ తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేలా కృషి చేయాలని వరంగల్ ఆర్జెడి కాటిపల్లి సత్యనారాయణ రెడ్డి అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల సెకండరీ పాఠశాలలను ఆయన సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలో జరుగుతున్న సాయంత్రపు అదనపు తరగతులను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా పిల్లలకు పాఠ్యాంశాలను బోధించి వారు సక్రమంగా దానిని అనుసరిస్తున్నారా లేదా పరిశీలించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ఎలాంటి సందేహాలు ఉన్న అదనపు తరగతుల్లో వాటిని ఆయా సబ్జెక్టులకు చెందిన ఉపాధ్యాయులు నివృత్తి చేయాలని అన్నారు. మరో మూడు నెలలు వార్షిక పరీక్షలు ఉన్నందున ప్రతి ఒక్క విద్యార్థి పరీక్షకు సిద్ధంగా ఉండే విధంగా ఉపాధ్యాయుడు కృషి చేయాలని ఆయన సూచించారు.

## మహా పాదయాత్రికునికి ఘన స్వాగతం

**సూర్య, సెంటినరీ కాలనీ**



అయ్యప్ప మాల ధరించి 48 రోజుల పాటు మహా పాదయాత్ర ద్వారా అయ్యప్పను దర్శించుకుని వచ్చిన మండలంలోని రత్నాపూర్ గ్రామ ఎక్స్ ఎంపీటీసీ ధర్ముల రాజసంపత్ కు గ్రామస్తులు, అయ్యప్ప భక్తులు సోమవారం ఘన స్వాగతం పలికారు. ముందుగా మారుతినగర్ హనుమాన్ దేవాలయం వద్ద మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శాలువా, పూలమాలలతో సంపత్ను సత్కరించారు. యువతల్లో భక్తి భావం పెంపొందించేందుకు సంపత్ చేపట్టిన మహా పాదయాత్ర స్ఫూర్తినిస్తుందన్నారు. అనంతరం సెంటినరీకాలనీ మీదుగా రత్నాపూర్ రామాలయం వరకు ర్యాలీగా బయలుదేరగా దారిపొడవునా గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. రామాలయంలో ప్రత్యేక పూజల అనంతరం గ్రామస్తులు, బీఆరెస్ నాయకులు శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, బీఆరెస్ మండల పార్టీ అధ్యక్షుడు శంకేషి రవీందర్, రైతుబంధు అధ్యక్షుడు మేదరవేన కుమార్ యాదవ్, బీఆరెస్ పట్టణ అధ్యక్షుడు కాపురవేన భాస్కర్, స్థానిక మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు, నాయకులు స్టాలిన్, అశోక్, మేడగొని రాజన్న, బుద్దె ఉదయ్, కుమారస్వామి, బాద్రపు ప్రశాంత్, వేగోలపు మల్లయ్య, రొడ్డ శ్రీనివాస్, మట్ట రాజు, ఆసం తిరుపతి, ఎలువాక సతీష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో గీత కార్మికుని హఠాన్మరణం

**సూర్య, కోనరావుపేట**



పొద్దంతా గీతవృత్తి చేసి ఇంటికి వచ్చిన గీత కార్మికులు గుండెపోటుకు గురై మృతి చెందిన సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఎదురుగట్ల రాజేశం గౌడ్ (55) కులవృత్తిలో భాగంగా గీత కార్మికునిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో రాజేశం రోజు మాదిరిగానే ఆదివారం పొద్దంతా తాటి చెట్లు గీసి ఇంటికి వచ్చి భోజనం చేసి పడుకున్నాడు. తెల్లవారుజామున రాజేశంకు ఒక్కసారిగా చాతిలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు సిరిసిల్ల హాస్పిటల్కు తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందాడు.మృతునికి భార్య లక్ష్మీ ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు.బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## సామాజిక సేవలో విద్యుత్ ఎస్సి, ఎస్టి ఉద్యోగులు

**సూర్య, జమ్మికుంట రూరల్**



పూలే-అంబేద్కర్ భావజాలంతో సామాజిక మార్గంలో ముందుకు సాగుతున్న తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఎస్సి, ఎస్టి ఉద్యోగుల సంక్షేమ సంఘం హుజురాబాద్ డివిజన్ సభ్యులు పాల్గొని, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు నిర్వహించిన పోటీ పరీక్షల్లో నెగ్గి, గ్రూప్ - 4 ఉద్యోగం సాధించిన పేద బిసి-పద్మశాలి జోగు వంశీకృష్ణ, ఓం ప్రకాష్, గాజుల శ్రీకాంత్ విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ పేదవారి కుటుంబాలలో అభివృద్ధి రేఖలు ప్రసాదించేది చదువు మాత్రమే అని అన్నారు. విద్య సౌకర్యాలు సరిగా లేని ఆ రోజుల్లో చదువుకోవడానికి వాళ్ళు పడ్డ కష్టాలను నెమరువేసుకుంటూ నేటి యువతకు స్ఫూర్తినిచ్చారు. కులమతాలకు అతీతంగా పేద విద్యార్థుల చదువుకై అండగా నిలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మొలుగురి సదయ్య, జోగు మల్లేశం టీచర్, పొన్నగంటి రవీందర్, బుర్ర కుమార్, విద్యుత్ ఉద్యోగులు టిఎస్సిఎస్టిఈఈఏ అంబాల వెంకటేశ్వర్లు, పుల్లూరి సంపత్, గుల్లి రవీందర్, రత్నయ్య, రుద్రారం స్వామి, గంగారపు రాజయ్య, రొంటాల సుమన్, దొడ్డే భాస్కర్, రావపల్లి ఎల్లయ్య, బాకి సతీష్, ఎర్రోళ్ల సంపత్, మారముల మహేష్ పాల్గొన్నారు.

## నీటి సంపులో పడి చిన్నారి మృతి

**- నర్మాలలో విషాదం**

**సూర్య, గంభీరావుపేట**



నీటి సంపులో పడి ఓ చిన్నారి మృతి చెందిన సంఘటన సోమవారం గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో చోటుచేసుకుంది.ఉప్పలయాల శ్రీనివాస్-మాధవిలకు ఇద్దరు కొడుకులు ఒక్క కూతురు చిన్న కూతురు దేవకి (18)నెలల చిన్నారి ఆడుకుంటూ వెళ్లి ప్రమాదవశాత్తు ఇంటి ఆవరణలో ఉన్న నీటి సంపులో పడిపోయింది. చిన్నారి కనిపించకపోవడంతో ఇంటి పరిసర ప్రాంతాలలో వెతికిన ఫలితం లేకపోవడంతో నీటి సంపులో గమనించగా చిన్నారి నీటి మునిగి ఉంది. వెంటనే బయటకు తీసి 108 వాహనంలో గంభీరావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందిందని వైద్యులు తెలిపారు. కాగా నీటి సంపులో పడి చిన్నారి మృతి చెందడంతో కాలనీలో విషాదం అలుముకుంది.చిన్నారి మృతికి గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఈనెల 5న గీత జ్ఞాన యజ్ఞ కరపత్రావిష్కరణ

**సూర్య, సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల గీతా ప్రచార సేవా సమితి ఆధ్వర్యంలో ఈనెల 5 నుండి ప్రారంభమయ్యే గీత జ్ఞాన యజ్ఞకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. సిరిసిల్ల చేనేత వస్త్ర వ్యాపార సంఘ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 45వ గీతా జయంతి వేడుకలు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గీతా ప్రచార సమితి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోడం నారాయణ,జనపాల శంకరయ్యలు మాట్లాడుతూ సిరిసిల్ల గాంధీ నగర్ హనుమాన్ దేవాలయంలో గీత జ్ఞాన యజ్ఞం కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. భగవద్గీతలోని ప్రథమ అధ్యాయము అర్జున విషాద యోగము బ్రహ్మశ్రీ బ్రహ్మచారి శ్రీ అక్షయ చైతన్య గారిచే ప్రవచనములు ఉంటాయని తెలిపారు. ఇట్టి ప్రవచనాలు 11వ తేదీ వరకు జరుగుతాయని,భక్తులు సకాలంలో హాజరై ప్రవచనాల్ని విని తరించాలని కోరారు. ఆవిష్కరణలో అంకారపు కృష్ణహరి,ఏనుగుల ఎల్లయ్య, గజ్జెల్లి రామచంద్రం, వేముల బక్కయ్య, జక్కని రమేష్, మెరుగు మల్లేష్, రుద్ర రాజేంద్రప్రసాద్, నరసయ్య, సాదుల ధర్మయ్య, వెంగళ కమలాకర్, మేరకు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లాకు మహర్దశ

- 4 పోలీస్ స్టేషన్‌లు మంజూరు
- యువ వికాస సభలో మరిన్ని వరాలజల్లులు కురిపించే అవకాశం
- ఎమ్మెల్యే కృషితో అభివృద్ధి పథంలోకి పెద్దపల్లి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఈనెల 4వ తేదీన జిల్లా పర్యటనకు విచ్చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుగానే జిల్లాకు వరాల జల్లు కురిపించారు. బుధవారం పెద్దపెల్లి పట్టణంలో యువ వికాస బహిరంగ సభలో నూతనంగా ఉద్యోగాలు సాధించిన 9000 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేయ డానికి జిల్లాకు వస్తున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుగానే జిల్లాకు నాలుగు పోలీస్ స్టేషన్ లు మంజూరు చేస్తూ వరాల జల్లు కురిపించారు.



సీఎం కు అత్యంత సన్నిహితు డిగా పేరున్న పెద్ద పల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేపిస్తూ అభివృద్ధి పథంలో ముందుకు దూసు కెళ్తూ అన్ని వర్గాల మన్నలను పొందు తున్నారు. ఎన్నికల హామీలో భాగంగా ప్రజలకు ఇచ్చిన హామీలు వాగ్దానాలను అన్నిటిని నెరవేరు స్తున్నారు. సోమవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నాలుగు పోలీస్ స్టేషన్లో మంజూరు చేస్తూ సోమవారం స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవి గుప్త ఉత్తర్వులు జారీ చేశారు. రోజు రోజు కూ మహిళల పై జరుగుతున్న దాడుల నేపథ్యంలో సత్వర న్యాయం కోసం మహిళా పోలీసు స్టేషన్, ట్రాఫిక్ రద్దీ తో క్రమబద్ధీకరణకు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, పెరుగుతున్న జనాభా కు అనుగుణంగా టౌన్, రూరల్ పోలీస్ స్టేషన్లు మంజూరు చేసింది. జీవో నెంబర్ 87 ద్వారా పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్, 85 ద్వారా పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్, 86 ద్వారా పెద్దపల్లి టౌన్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, 88 ద్వారా ఎలిగేడు పోలీస్ స్టేషన్ మంజూరు చేస్తూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవి గుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు ఒక్కరోజు ముందే పోలీస్ స్టేషన్ ల మంజూరు చేస్తూ ఉత్తర్వులు వెలువడడంతో బుధవారం జరిగే బహిరంగ సభలో మరిన్ని వరాలజల్లులు కురిపించే అవకాశం ఉన్నట్లు పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజా ప్రభుత్వంలో సకల జనులు సంబరంగా ఉన్నారు

- దీక్షా దివస్ మీటింగు జరుపుకోవడానికి కూడా బిఆర్ఎస్ పార్టీ అవినీతి సొమ్ము
- రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆనందాన్ని వ్యక్తం చేసిన లబ్ధిదారులు
- సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రజా ప్రభుత్వంలో సకల జనులు సంబరంగా ఉన్నారని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. నగరంలోని శాతవాహన యూనివర్సిటీ ఎదుట మహాత్మా జ్యోతిబాపూలే చౌరస్తా వద్ద, నాకా చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఏడాది ప్రజా పాలన విజయోత్సవ సంబరాలకు ముఖ్య అతిథిగా హాజరై.. కాంగ్రెస్ పార్టీ జెండాలను ఆవిష్కరించి స్థానికులు లబ్దిదారులతో విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పది సంవత్సరాలు ప్రజలను మోసం చేసి లక్షల కోట్ల అప్పులు మిగిల్చిన బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం నుండి విముక్తి లభించి ప్రజా పాలన వచ్చి ఏడాది అవుతున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్య కర్తలు, నాయకులు ప్రజలతో మమేకమై ఈ సంబరాల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. 500 కు గ్యాస్ సిలిండర్ వస్తుందా, బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారా, 200 యూనిట్ల లోపు వినియోగించుకున్న లబ్ధిదారు





లకు గృహ జ్యోతి వస్తుందా, కులగణన సక్రమం గా జరుగుతుందా అని ప్రజలను తాము అడిగితే సంతోషం వ్యక్తం చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ తాము తమకు సకాలంలో అందుతున్నాయని, ఆనందంగా చెప్పడంపై రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని, ఇచ్చిన మాట కు కట్టుబడి హామీలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. బిఆర్ఎస్ పార్టీ చేసిన పాపాలను కడుగుతూ ప్రజలకు ఆమోదయోగ్య మైన ప్రజాపాలనను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందిస్తుందన్నారు. నగరవ్యాప్తంగా కలియతిరిగి ప్రజలను కలుస్తూ.. వారికి అందుతున్న సంక్షేమ పథకాలపై ఆరా తీస్తూ సంబరాలను నిర్వహి స్తామన్నారు. తాము వెళ్లిన చోటల్లా ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని, స్వచ్ఛందంగా ప్రజలు సంబరాలు పాల్గొంటున్నారని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు తమకు బేషుగ్గా అందుతు న్నాయని, ప్రజా పాలనను అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ రాబోయే 20 సంవత్సరాల పాటు అది కారంలో ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమాలలో ఎండి తాజ్, కొరివి అరుణ్ కుమార్, సమద్ నవాబ్, గుండాటి శ్రీని వాస్ రెడ్డి, డివిజన్ల బాధ్యులు అస్తపురం రమేష్, మల్లికార్జున్, తిరుమల, రజిత రెడ్డి, కమ్రొద్దిన్, షేక్ శేహెన్ష, సిరాజొద్దిన్, బషీర్, మహమ్మద్ భారీ, షబానా మహమ్మద్, నదిం, జాఫర్, ఇమామ్, స్వప్న, గన్ను మహేందర్ రెడ్డి, కిరణ్ రెడ్డి, వాడే వెంకట్ రెడ్డి, మామిడి సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థులకు సౌకర్యాలు మెరుగుపరచాలి

**సూర్య, హుజురాబాద్**



ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే హాస్ట ల్లోని పిల్లలకు భోజన వసతి సక్ర మంగా ఉండి సౌకర్యాలు కావాలని బిఆర్ఎస్వి విభాగం నాయకులు విడపు అనురాగ్ అన్నారు. బిఆర్ ఎస్వి హాస్టల్ బాట పిలుపునిచ్చిన నేపథ్యంలో సోమవారం హుజురాబాద్ పట్టణ శివారులోని కేసీ క్యాంపులో గల గురుకుల పాఠశాలలను సంద ర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో ఉన్న మౌలిక సౌకర్యాలను వారు పరిశీలించారు. పిల్లలకు భోజనాలను అందిస్తున్న విధానాన్ని చూసి పరి స్థితులను గమనించారు. ఆహారం బాగున్నప్పటికీ పరిసర ప్రాంతాలన్నీ లోపభూయిష్టంగా ఉన్నట్లు వారు గమనించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భోజన విషయంలోగాని ఇతర విషయాల్లో ఎలాంటి ఇబ్బం దులు ఉన్న తమకు ఫోన్ చేయాలని సూచించారు.

## విద్యార్థినిలకు అన్నదానం

**సూర్య మంథని రూరల్**



మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం పుట్టిన రోజు సందర్భంగా కళాశాలలో విద్యార్థినులకు సోమవారం అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా ఇంటర్ విద్యాధి కారిణి కల్పన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లా డుతూ విద్యార్థుల ప్రేమానురాగాల మధ్య ప్రిన్సిపాల్ అరవై ఏళ్ళ పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం అభినంద నియమన్నారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గోన్నారు.

## అరెస్టులకు కారణం కేటీఆర్ఏ

**సూర్య తంగళ్ళపల్లి**



బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అక్రమాల వల్లే మీపై కేసులు అవుతున్నాయని కేసులకు కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ అన్నారు. తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. బిఆర్ఎస్ నాయకులపై కేసులు అవుతున్నాయంటే దానికి కారణం ఎమ్మెల్యే కేటీఆర్ ఏ అన్నారు. మీపై ఎందుకు కేసులు అవుతున్నా యో తెలుసుకొని ప్రెస్ మీట్ పెట్టాలని అన్నారు. మీరు చేసిన అక్రమాల వల్లే కేసులు అవుతున్నాయని, త్వరలోనే బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ల్యాండ్ అక్రమాల ను బయటకు సాక్షదారులతో నిరూపిస్తామ న్నారు. ఎవరైనా కాంగ్రెస్ నాయకులపై, కార్యకర్తలపై తప్పుడు కూతలు కూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఎంసి వైస్ చైర్మన్ నేరల్లా నరసింహం గౌడ్, లింగాల భూపతి, బైరినేని రాము, పొన్నాల పరశురామ్, మీరలా శ్రీనివాస్ యాదవ్, బాలసాని శ్రీనివాస్ గౌడ్, భారత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల ప్రజలకు అటవీ శాఖ అధికారుల అవగాహన

**సూర్య వీర్నపల్లి**



వీర్నాపల్లి మండలం లోని మద్దిమల్ల బాబా య్ చెరువు తండా రంగంపేట్, ఎర్రగడ్డ తండా కంచర్ల రాసి గుట్ట తండా లొద్ది తండా గ్రామాల్లో అటవీ శాఖ అధికారులు అడవుల్లో అగ్ని ప్రమాదాలు జరగడానికి గల కారణాల గురించి అగ్ని నిర్వహణకు అటవీ వన్యప్రాణుల రక్షణ చేపట్టాల్సిన చర్యల గురించి ఆయా గ్రామాల ప్రజలకు అటవీ శాఖ అధికారులు సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అడవికి నిప్పు అంటించకూడదు వన్యప్రాణులు ఉంటాయి కాబట్టి వన్యప్రాణుల సంరక్షణ వన్యప్రాణులను రక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రంజిత్ కుమార్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వీర్నపల్లి, సక్కారం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ గొల్లపల్లి, పద్మ లత ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్-ఆల్మ స్పూర్, కిరణ్ కుమార్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్-మద్దిమల్ల నార్త్, సతీష్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్-ఆల్మస్పూర్, రజిత ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మద్దిమల్ల సౌత్, బేస్ క్యాంపు వాచర్స్ రాము, రాజు, శ్రీను, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనపై ఆటపాట కార్యక్రమం

**సూర్య ముత్తారం**



ప్రజా పాలనపై ఆటపాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా ముత్తారం మండలంలోని సర్వారం, లక్కారం, మచ్చుపేట గ్రామాలలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళా బృందం ఆరు గ్యారంటీలు, ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పైన తమ ఆటపాటలతో అవగాహన కల్పించారు. నవంబర్ 19 తారీఖు - డిసెంబర్ 7 తారీఖు వరకు ప్రజా పాలన విజయోత్సవ కళాయాత్ర జిల్లా వ్యాప్తంగా కొనసాగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి కళాకారులు ఇల్లందుల మల్లేష్ గౌడ్, బుర్ర శంకర్ గౌడ్, శైలేంద్ర రాజన్న, ఢిల్లీ, వెంకటస్వామి, కన్నూరి రేణుక, నారగోని సరిత, జక్కుల స్వప్న, శ్రీవల్లి తదితరులు పాల్గొన్నారు.

## యునైటెడ్ ఆటో ఓనర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడుగా నాంపల్లి

**సూర్య - సుల్తానాబాద్**



తెలంగాణ నాన్ పొలిటికల్ జేఏసీ యునైటెడ్ ఆటో ఓనర్స్ డ్రైవర్స్ అసోసియేషన్ పెద్దపెల్లి జిల్లా ఉపాధ్యక్షులుగా సుల్తానాబాద్ పట్టణానికి చెందిన ఎనగందుల నాంపల్లిని నియమించికట్లు రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని అన్ని మండల, గ్రామ కమిటీలను ఎన్నుకోవాలని అన్నారు. తన నియామకానికి సహకరించిన యూనియన్ నాయకులకు నాంపల్లి కృతజ్ఞతలు తెలిపారు.

# నగదు రహిత లావాదేవీలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలి

## - మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

సూర్య మంథని రూరల్

నగదు రహిత లావాదేవీలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. మంథని కెడిసిసి బ్రాంచ్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత నగదు రహిత లావాదేవీలపై మండలంలోని పుట్టపాక గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశానికి సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. బ్యాంకుల లావాదేవీలన్ని డిజిటలీకరణ జరిగి నందున ప్రతి ఒక్కరు ఆర్థిక లావాదేవీలపై, నగదు రహిత లావాదేవీలపై అవగాహన ఏర్పర్చుకోవాలన్నారు.గ్రామీణ ప్రాంత రైతులు, ప్రజల ఆర్థిక, జీవన ప్రమాణాలను మెరుగు పర్చేందుకు సహకార బ్యాంక్, సంఘాల ద్వారా అందిస్తున్న ఋణాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కెడిసిసి బ్యాంక్ మంథని మేనేజర్ కె. ఉదయశ్రీ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు పెరిగి పోతున్నందున ఏటిఎం పిన్ నెంబర్లు, ఓటీపీ పాస్వర్డ్



ఇతరులతో పంచుకోరాదని, ఎటిఎం కార్డు పిన్ నంబర్లు తరుచుగా మార్చుకోవాలని సూచించారు. సహకార బ్యాంక్ ద్వారా పాడి పశువులు, గొర్రెలు, పండ్లు, ఆయిల్ ఫాం తోటల పెంపకం, పాలీహౌస్లు, పవర్ టిల్లర్స్, గోదాంలకు, ట్రాక్టర్స్, హార్వేస్టర్లు, గోల్డ్ లోన్స్, స్వయం సహాయక సంఘాలకు, గృహ నిర్మాణాలు, కొనుగోళ్లకు, వ్యాపారస్తులకు, ఉద్యోగస్తులకు వ్యక్తిగత, విదేశీ విద్యా, మార్టిగేజ్, ఎస్ హెచ్ జి, జె ఎల్ జి, ఇళ్ల రిపేరుకు, ఇంటిరియర్ డెకరేషన్స్కు, పిఎంఇజిపి, కార్పొరేషన్ ఋణాలు అందిస్తున్నామన్నారు. ఫిక్స్ డ్ డిపాజిట్లపై సాధారణ పౌరులకు 7.60శాతం, సీనియర్ సిటిజన్స్కు 8.10శాతం వడ్డీ కల్పిస్తున్నామని, సాధారణ పౌరులకు కుమ్యులేటివ్ ఇంట్రెస్ట్ తో కలిపి 7.82 శాతం, సీనియర్ సిటిజన్స్కు 8.35 శాతం కల్పిస్తున్నామన్నారు. అలాగే బ్యాంక్ లాకర్ సదుపాయం ఉందన్నారు. అలాగే సహకార బ్యాంక్ ద్వారా అందిస్తున్న యూపిఐ, ఐఎంపిఎస్, గూగుల్ పే, ఫోన్ పే, ఆన్లైన్ సేవలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బ్యాంక్ యందు ఖాతా కలిగిన ప్రతి ఒక్క ఖాతాదారుడు తమ ఈ ఆధార్ బ్యాంక్ లో సమర్పించి కె వైసి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ డిఈ దిలీప్, అసిస్టెంట్ మేనేజర్లు పోతరాజు సతీష్, బూడిద వసంత, సిబ్బంది యం.మహేందర్, అమరేందర్, కె.రమేష్, నాయకులు చాట్లపల్లి సంతోష్, ఎడ్ల శ్రావణ్, సవాయి గణేష్, కన్నూరి సుదర్శన్, రేపాక శంకర్, పెద్ద సంఖ్యలో బ్యాంకు ఖాతాదారులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మాల మాదిగల మధ్య చిచ్చు పెట్టడానికే సింహగర్జన

సూర్య మంథని రూరల్

హైదరాబాదులో మాలల హక్కుల సాధన పేరిట సింహ గర్జన బహిరంగ సభ ఏర్పాటు చేయడం మాల మాదిగల మధ్య చిచ్చు పెట్టడానికేనని మాదిగ మిత్ర మండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటగిరి పాపన్న, మాదిగ సంఘ నాయకుడు ఇరుగురాల సంతోష్ లు అన్నారు. సోమవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే వివేక్ మాల మాదిగల మధ్య విభజించి పాలించు అనే సూత్రాన్ని పాటిస్తూ న్నారని, గత 60 సంవత్సరాలుగా వివేక్ కు మాలలు గుర్తు రాలేదా? ఇప్పుడే గుర్తుకు వచ్చారా అని వారు ప్రశ్నించారు. సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ 59 కులాలకు రిజర్వేషన్ వర్తించాలని తీర్పు ఇవ్వడంతో దానిని అడ్డుకునేందుకే వివేక్ కుట్రలు చేస్తున్నారని వారు ఆరోపించారు. నిరుపేదల పట్ల వివేక్ కు ప్రేమ ఉంటే ఎంపీ ఎమ్మెల్యేగా ఉన్న ఆయన ఈ ప్రాంతంలో ఒక పరిశ్రమను ఏర్పాటు చేసి



ఉపాధి కల్పించే వాడని ఆరోపించారు. రిజర్వేషన్ల వర్గీకరణతో సబండ వర్గాలకు న్యాయం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఏబిసిడి వర్గీకరణ లేకుంటే ధనికులకే అవకాశం లభిస్తుందని, నిరుపేదలకు అవకాశం లభించదన్నారు. మందకృష్ణ మాదిగల జాతి అభివృద్ధి తోపాటు వికలాంగులకు,ఇతర వర్గాల గుండె జబ్బుల కోసం పోరాటం చేసిన ఆయనను విమర్శించే నైతిక హక్కు వివేక్ కు లేదని వివేక్ మాటలు నమ్మి మాలలు మోసపోవద్దని కలిసిమెలిసి ఉన్న వారి మధ్యలో తన సొంత ప్రయోజనాల కోసం రాజకీయం చేస్తున్నారని వారు దుయ్యబట్టారు. 2029 ఎన్నికల్లో వివేక్ ను చిత్తుగా ఓడించి మాదిగల సత్తా ఏంటో చూపిస్తామన్నారు వివేక్ కు దమ్ము ఉంటే జనరల్ స్థానాల్లో పోటీ చేసి గెలుపొందాలని సూచించారు. సుప్రీంకోర్టు తీర్పు రిజర్వేషన్లు అన్ని వర్గాలకు అందాలని ఏబిసిడి వర్గీకరణ చేయాలని తీర్పునిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం ఇచ్చాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తానని ప్రకటించారని దానిని వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. వివేకకు మంత్రి పదవి కోసమే వారు ఆరోపించారు. మాదిగల సభ పెడితే అంతకు రెట్టింపుగా జనాలు వస్తారని వర్గీకరణ అడ్డుకునే వివేక్ నాటకాలు ఆడుతున్నారాన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఇరుగురాల ప్రసాద్, పోడేటి బాపు, వెంకటస్వామి, గాడెపు పోశం, లింగయ్య, ఆరెపల్లి బాణయ్య, పుల్లూరి పీరయ్య, తిరుపతి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సెక్యూరిటీ గార్డుకు నగదు పురస్కారం

## అభినందించిన జీఎం బి.వెంకటయ్య

సూర్య, సెంటినరీ కాలనీ



విధి నిర్వహణలో దొంగతనం జరగ కుండా నిరోధించిన కె.ఆనందరావ్, సెక్యూరిటీ గార్డును ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య అభినందిం చి నగదు బహుమతి మరియు ప్రశంస పత్రంఅందజేశారు. తేదీ:25.11. 2024 నైట్ షిఫ్ట్ జీడికె 7 ఎల్ఇపి గని వద్ద విధులు నిర్వహిస్తున్న కె.ఆనంద రావ్(సెక్యూరిటీ గార్డు) గని ఆవరణ ముందు ఉన్న చెట్ల పొదల నుండి గుర్తు తెలియని వ్యక్తులు సింగరేణి సంస్థకు చెందిన ఇనుము స్క్రాప్ దొంగతనంగా ఎత్తుకు పోవుచూడంగా, గమనించిన సెక్యూరిటీ గార్డు త్వరగా స్పందించి, పరిగెత్తి వెళ్ళి వారిని ఆటంకించగా, వారు ఇనుము స్క్రాప్ పడవేసి పారిపోయారు. ఈ విషయాన్నిపై అధికారులకు సమాచారం అందించి సంస్థకు నష్టం కలగకుండా చూశారు. ఈ స్క్రాప్ ను సెక్యూరిటీ సిబ్బంది స్వాదీనం చేసుకున్నారు. ఈ స్క్రాప్ విలువ రూ.7,500/–లు ఉంటుంది.విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండి ఆస్తులు పరిరక్షించడం అభినందనీయమని, దీనిని స్ఫూర్తిగా తీసుకొని సెక్యూరిటీ సిబ్బంది విధులు నిర్వహించాలని, అంకితభావంతో పని చేస్తే సంస్థలో ఎప్పుడు గుర్తింపు ఉంటుందని ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య అన్నారు. ఈ కార్యక్రమములో వకీల్ పల్లి ప్రాజెక్ట్ అధికారి ఏ,నెహ్రూ, డిజిఎం(పర్సనల్) & అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామ చంద్ర, ఏరియా సర్వే అధికారి బి.దేశాయి, ఎస్ఇ పర్చేజ్ పండరీనాథ్, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, ఫారెస్ట్ అధికారి నవీన్ కుమార్, జూనియర్ ఇన్స్పెక్టర్ పి.రాజయ్య, ఫిట్ సెక్రెటరీ నర్సయ్య మరియు ఇతర అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మనను సన్మానించిన సంఘం సభ్యులు

సూర్య రుద్రంగి



రుద్రంగి మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతిని రుద్రంగి లక్ష్మీనంసింహస్వామి, రాజరాజేశ్వర మున్నూరుకాపు సంఘాల సభ్యులు సోమవారం శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో గ్రామంలో రైతుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. నా నియ మకానికి కృషి చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనరసింహ స్వామి, రాజరాజేశ్వర మున్నూరుకాపు సంఘం సభ్యులతో పాటు తదితరులు ఉన్నారు.

## దత్తాత్రేయ జయంతికి ప్రభుత్వ విప్కు ఆహ్వానం

సూర్య బోయినపల్లి

బోయినపల్లి మండలం వరదవెల్లిలో డిసెంబర్ 14 నుండి 16 వరకు జరిగే దత్త జయంతి ఉత్సవాలకు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ ను వరదవెల్లి దత్తాత్రేయ ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. స్వయంభుగా వెలిసిన దత్తాత్రేయని 44వ జయంతి ఉత్సవాలు మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు మూడు రోజులపాటు దత్తాత్రేయ ఆలయానికి వెళ్లేందుకు బోట్ సౌకర్యాన్ని కల్పించినట్లు వారు తెలిపారు.

## సర్పంచుల పెండింగ్ బిల్లుల కోసం భవిష్యత్ కార్యాచరణ

సూర్య సిరిసిల్ల టౌన్



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో తాజా మాజీ సర్పంచ్ల జేఏసీ జిల్లా అధ్యక్షులు అక్కెనపల్లి కరుణాకర్ అధ్యక్షతన జిల్లా స్థాయి సమావేశ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన పెండింగ్ బిల్లుల కోసం భవిష్యత్ కార్యాచరణను రూపొందించారు.ఈ సమావేశంలో సర్పంచ్లకు రావాల్సిన పెండింగ్ బిల్లులు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చేయాలని చేస్తున్నటువంటి ఉద్యమ తీరు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు.ఈనెల 4న అంబేద్కర్ చౌరస్తా నుండి కలెక్టరేట్ వరకు పాదయాత్ర నిర్వహించాలని నిర్ణయించారు.ఈనెల 7న అంబేద్కర్ చౌరస్తా వద్ద వంటావార్పు వంటి కార్యక్రమాలు చేసి ప్రభుత్వంపై నిరసన తెలియజే స్తామన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్ లకు రావాల్సిన పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అక్కెనపల్లి కరుణాకర్,జిల్లా ప్రధాన కార్యదర్శి దుమ్మ అంజయ్య,జిల్లా ఉపాధ్యక్షులు గణప శివ జ్యోతి,గౌరవ అధ్యక్షులు చాకలి రమేష్,బొజ్జం మల్లేశం, కోశాధికారి వెన్నమనేని వంశీ కృష్ణారావు, కార్యదర్శులు కోల నరసయ్య,గున్నాల లక్ష్మణ్, సంయుక్త కార్యదర్శి గాండ్ల సుమతి,తాడేపు ఎల్లం, కీర్తి రెడ్డి వెంకట నరసింహారెడ్డి,పడిగల రవీందర్, కార్యవర్గ సభ్యులు చిట్నేని శ్రీనివాస రావు, మంతెన సంతోష్ రెడ్డి,రాచూరి రాజేష్,తదితర సర్పంచులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఏం అభివృద్ధి చేసింది

సూర్య వీర్నపల్లి



వీర్నపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ మాట్లాడుతూ నిన్న చూసినట్లయితే బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య తన పదవిని తప్పి మాట్లాడుతున్నాడు ఎందుకంటే బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వం 10 సంవత్సరాల అధికారంలో ఉండి ఏమి అభివృద్ధి చేసిందని అన్నారు. గౌరవనీయులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి వారు వచ్చి కూడా ప్రోటోకాల్ ప్రకారమే ప్రారంభోత్సవాలు చేశారు అని అన్నారు. దానికి మీకేం అవసరం అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ రాముల నాయక్, బీసీ సెల్ అధ్యక్షుడు నదగిరి శ్రీనివాస్, సీనియర్ నాయకులు దేశరాజు కుమార్, యూత్ నాయకుడు జేలేందర్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలి

సూర్య ఓదెల

ఈనెల 4 న పెద్దపల్లిలో జరిగే ప్రజాపాలన విజయోత్సవ సభలో ఓదెల మండలం నుండి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండేటి ఐలయ్య యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పాలనలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సీఎం రేవంత్ రెడ్డి వేలాదిగా నర్సింగ్ ఆఫీసర్స్ ,పోలీస్, గ్రూప్ 4 ఉద్యోగాలు సుమారు 60 వేల వరకు ఇచ్చారని, ఇకముందు నిరుద్యోగులకు కొలువులు రావాలన్నా రైతులకు రుణమాఫీ కావాలన్నా ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాలన్న కాంగ్రెస్ ప్రభుత్వం తో మాత్రమే సాధ్యమవుతుందని ఆయన అన్నారు. పంట పండించిన ప్రతి రైతుకు పంట గిట్టుబాటు ధరతో పాటు క్వింటాల్ కు 500 బోనస్ ఇవ్వడంతో రైతులు సీఎం రేవంత్ రెడ్డికి జై కొడుతున్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోట సత్యనారాయణరెడ్డి, సామ రాజేందర్, సదాశివ్, గుండేటి శంకరయ్య, గాజుల గోపాలకృష్ణ, చిటికేసి సమ్మయ్య, లక్ష్మయ్య, మల్లారెడ్డి ,రాజయ్య, మల్లేష్, మాటూరి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్

**సూర్య-గోదావరిఖని**

ఇక్కడి సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రభుత్వ వైద్య కళాశాల, జనరల్ హాస్పిటల్ కు అనుబంధంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ నర్సింగ్ కళాశాల శిలాఫలకాన్ని సోమవారం సాయంత్రం రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆవిష్కరించారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో హిజ్రాలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక వైద్య విభాగాన్ని కూడా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యపు పాలనలో అసంపూర్తిగా వదిలేసిన ప్రభుత్వ మెడికల్ కళాశాల పూర్తిస్థాయి నిర్మాణానికి ప్రభుత్వ పెద్దల సహకారంతో కృషి చేసినట్లు వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో



గడీల పాలనకు తెరపడి ప్రజాపాలన సంవత్సర కాలం పూర్తయిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా సంబరాలు జరుగుతుండగా రామగుండంలో మాత్రం అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించు కోవడం సంతోషంగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో రామగుండం ప్రాంతాన్ని మెడికల్ హబ్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు రాజ్ ఠాకూర్ వివరించారు. రామగుండంలో నాణ్యమైన వైద్యం ప్రతి నిరుపేదకు అందే విధంగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని, తల్లి జన్మనిస్తే వైద్యుడు జీవం పోస్తున్నాడని, వైద్యుడు దైవంతో సమాన మని దేవుడి తర్వాత అంతలా రెండు చేతులెత్తి మొక్కే ప్రతిరూపం వైద్యుడు అని ఇక్కడున్న విద్యార్థులంతా మదర్ థెరిసా ఆదర్శంగా తీసుకొని ఉన్నతమైన వైద్యులుగా రాణించాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హిమబిందు సింగ్, ఆసుపత్రి సూపరింటెండెంట్ దయాల్ సింగ్ తో తదితరులతో పాటు పలువురు వైద్య నిపుణులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# అర్హులకే ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**

అర్హులై కూడా డబల్ బెడ్ రూమ్ డ్రాలో రానివారికి ఇందిరమ్మ ఇండ్ల పథకంలో మొదటి ప్రాధాన్యత ఇవ్వా లనీ,సిరిసిల్ల పట్టణంలోని నిరుపేదలకు నివాస స్థలంతోపాటు ఇల్లు నిర్మించు కోవడానికి ఐదు లక్షల అందించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యా లయం ఎదుట బాధితులు ధర్నా చేపట్టారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాల యం ముందు ధర్నా నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు సిపిఎం సిరిసిల్ల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ముషం రమేష్ సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కోడం రమణలు మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్ డ్రాలో రాని వారికి ఇందిరమ్మ



ఇళ్ల పథకంలో మొదటి ప్రాధాన్యతగా గుర్తించి నివేశస్థలంతో పాటు ఇల్లు నిర్మించుకోవడా నికి ఐదు లక్షలు ఇవ్వాలని కలెక్టర్ కు సూచించారు. ఎన్నో ఏళ్ల నుండి ఇల్లు లేక కిరాయికుంటూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారనీ,తెలంగాణ వచ్చినంక సొంత ఇల్లు వస్తుందని ఆత్మగౌర వంతో బతకవచ్చనే ఆశతో ఎదురుచూసిన వారి ఆశలు అడి ఆశలు అయ్యాయని అన్నారు.గత ప్రభుత్వం లో అనేక సర్వేలు నిర్వహించి డ్రా ద్వారా ఎంపిక చేయడం వలన వీరికి అన్యాయం జరిగిందన్నారు. సర్వేలో భాగంగా అధికారులు సరియైన సర్వే నిర్వహించకపోవడంతో అనర్హులకు డబుల్ బెడ్ రూమ్ రావడం జరిగిందనీ అన్నారు.నిజమైన అర్హులైన వాళ్ళందరికీ ప్రభుత్వం అండగా ఉండి ఇందిరమ్మ ఇండ్లు అందించాలని, గతంలో అనర్హుల కు కేటాయించిన డబల్ బెడ్ రూమ్ లను కూడా దర్యాప్తు చేయించి తొలగించి అర్హులకు అందించ చాలని కోరారు.ఈ కార్యక్ర మంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి, సీపీఎం సిరిసిల్ల పట్టణ కార్యదర్శి అన్నల్ దాస్ గణేష్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సూరం పద్మ, బెజిగం సురేష్, మోర తిరుపతి నల్ల బాలు, దాసరి రూప,గట్ల సప్న,బోనాల లక్ష్మి,150 మంది డబుల్ బెడ్ రూమ్ బాధితులు పాల్గొన్నారు.

## అక్రమ దందాలు చేస్తే ఎవరైనా చట్టానికి అతిథిలే

**- చొప్పదండి ప్రకాష్**

**సూర్య సిరిసిల్ల టౌన్**




బొల్లి రామ్మోహన్ అరెస్టు విషయం లో కాంగ్రెస్ పార్టీ ప్రమేయం ఏమీ లేదని ఇది కావాలనే బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ అన్నారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చొప్పదండి ప్రకాష్,వైద్య శివప్రసాద్, ఆకునూరి బాలరాజులు మాట్లాడుతూ చట్టానికి ఎవరు చుట్టం కాదని తప్పు చేసిన వారు ప్రతి ఒక్క శిక్ష అనుభవించాలని అన్నారు.అరెస్ట్ అయిన వారు ఎటువంటి వారో సిరిసిల్ల ప్రజలకు తెలుసని అన్నారు.అక్రమ దందాలు చేస్తే ఎవరైనా జైలుకు పోవాల్సిందేనని అన్నారు.అధికారులు అడ్డుపెట్టుకొని టిఆర్ఎస్ ప్రభుత్వం ఇష్టం వచ్చినట్లు అక్రమ కేసులు పెట్టారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారులు స్వేచ్ఛగా పనిచేస్తున్నారని అన్నారు.కొంతమంది టిఆర్ఎస్ నాయకులు ప్రెస్ మీట్ పెట్టడమే సిగ్గుచేటన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆడెపు చంద్రకళ,కత్తెర దేవదాస్, భీమారం శ్రీనివాస్,బొప్ప దేవయ్య,నేరెళ్ల శ్రీకాంత్ గౌడ్,రాగుల జగన్,యెల్లె లక్ష్మీనారాయణ, కుడిక్యాల రవి కుమార్,గొనె ఎల్లప్ప,నక్క నరసయ్య,నేదురి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బాలో అతిథి మహిళ ఉపాధ్యాయుల దరఖాస్తులు చేసుకోవాలి

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయంలో సాంఘకశాస్త్రం-సి ఆర్ టి అతిథి ఉపాధ్యాయులు పని చేసేందుకు మహిళా అభ్యర్థినులు దరఖాస్తు చేసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ మంద లింగవ్వ తెలియజేస్తు న్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరమునకు మాత్రమే ఉంటుందని తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు మూడు రోజుల గడువులోగా దరఖాస్తులను కె.జి.బి.విలో సమర్పించాలని కోరనైనది.

## మేడిపల్లి భూములు ఇచ్చేది లేదు...

**ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు**

**- తేల్చి చెప్పిన రైతులు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని మేడిపల్లి శివారులోని భూములను ఇండస్ట్రియల్ పార్కు కోసం భూ సేకరణ నిలిపివేయాలని డిమాండ్ చేస్తు సోమవారం పెద్దపల్లి ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.ఈ మధ్య కాలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కోసం మేడిపల్లి శివారులో గల భూములను సేకరించడానికి ఒక జీ.ఓ విడుదల చేయడం జరిగింది. కానీ మా యొక్క భూములను ఇవ్వడానికి మేము సిద్ధంగా లేము. ఈ చర్యకి మేమందరం వ్యతిరేకం. గతంలో కూడా కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటు కోసం మా యొక్క మేడిపల్లి శివారులో గల దళితులు సాగు చేస్తున్న సుమారు 170 ఎకరాల భూములను ప్రభుత్వం తీసుకోవడం జరిగింది. ఇప్పుడు ఉన్న ఈ యొక్క భూములను కూడా తీసుకోవడం వలన మా యొక్క గ్రామంలో మూగజీవుల, రైతుల మనుగడ కోల్పోవడం జరుగుతుంది. కావున మీ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించుకునే విషయం ఏమనగా ఈ యొక్క భూ సేకరణను నిలిపివేయాలని విన్నవించుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు, నాయకులు కొండు లక్ష్మణ్, బాద్రాపు కృష్ణమూర్తి, బర్ల వెంకన్న, బాద్రాపు రంగయ్య, బర్ల రాంనరేందర్, పాను గంటి ప్రశాంత్, సాగర్ల తిరుపతి, బాద్రాపు శ్రీనివాస్, దాసరి మల్లి, జక్కుల మహేష్, చిదురాల శివ తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ నమోదు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**- ఎంఈఓ తుమ్మ శ్రీనివాస్**

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రంలోని ఆధార్ నమోదు సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎం ఈ ఓ తుమ్మ శ్రీనివాస్ అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవరణంలో సోమవారం ఆధార్ సెంటర్ ఎం ఈ ఓ తుమ్మ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో ఏ ఎం సి చైర్మన్ రాములు నాయక్, సెస్ డైరెక్టర్ మల్లేశం, మాజీ సర్పంచ్ దినకర్, మాజీ ఎంపిటిసి అరుణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్, డైరెక్టర్ శ్రీనువాస్ ఉన్నారు.

## ప్రజాపాలనపై సాంస్కృతిక సారథి కళాకారుల కళా యాత్ర

**సూర్య తంగళ్లపల్లి**



తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీలపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల ఆధ్వర్యంలో ప్రజాపాలన కళా యాత్రను ప్రారంభించా రు.అందులో భాగంగా కళా యాత్రను సోమవారం తంగళ్లపల్లి మండలం లోని చిన్నలింగాపూర్,కస్బెకట్కూరు,మండేపల్లి గ్రామాల్లో కళా ప్రదర్శనను చేపట్టారు.ఈ ప్రదర్శనలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలలోని మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, యువతకు 56 వేల ఉద్యోగ ఉపాధి అవకాశాలను, గృహజ్యోతిలో పేదలకు 200 యూనిట్స్ఉచిత విద్యుత్, సిలిండర్ పై 500 రూపాయల సబ్సిడీ, ఆరోగ్య శ్రీలో 5లక్షల నుండి 10లక్షలపై,రైతులకు ఎకరాలంలో 2లక్షల రుణ మాఫీ,స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు,మహిళా శక్తి క్యాంటీన్ ల ద్వారా మహిళలు ఆర్థిక సాయం,స్కిల్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీల వంటి అభివృద్ధి పథకాల పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రచారాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు, జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం టీం లీడర్ ఎడమల శ్రీధర్ రెడ్డి, కళాకారులు పొత్తూరి రాజు, శ్రీరాముల రామచంద్రం,గ్రామాల ప్రజలు,పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ ఇప్పించండి సారు

**- 10 నెలల నుండి ఆగిన పింఛన్**

**- దివ్యాంగుడి ఇబ్బందులు**

**- పింఛన్ కోసం వేడుకుంటున్న రాజు**

**సూర్యకోనరావుపేట**



పింఛన్ పైనే ఆధారపడి బతుకుతున్న ఓ దివ్యాంగుడి పింఛన్ ను అధికారులు నిలిపివేశారు. దీంతో పది నెలలుగా అధికారులు, కార్యాలయాల చుట్టూ అవస్థలు పడుతూ తిరుగుతున్నాడు. బాధితుని కథనం ప్రకారం... కోనరావుపేట మండలం కనగర్తి గ్రామానికి చెందిన లింగంపెల్లి రాజుకు రెండు కాళ్లు సరిగా పనిచేయకపోవడంతో నడవలేడు. ఫిబ్రవరి 2022లో సదరమ్ శిబిరానికి వెళ్లగా అధికారులు 50 శాతం వైకల్యం ఉన్నట్లు సర్టిఫికెట్ జారీ చేశారు. కొద్దినెలలు సక్రమంగా వచ్చిన పింఛన్ ను ఫిబ్రవరి 2024 నుంచి నిలిచిపోయింది. అధికారుల వద్దకు వెళ్లగా సదరమ్ సర్టిఫికెట్ గడువుతేదీ అయిపోయిందని రెన్యూవల్ చేసుకోవాలని సూచించారు. రెన్యూవల్‌కు దరఖాస్తు చేసుకునేందుకు మీసేవకు వెళ్లగా సిస్టమ్ తీసుకోవడంలేదు. సర్టిఫికెట్ ఉన్నట్లు చూపిస్తోంది. అధికారుల వద్దకు వెళ్లగా మళ్లీ రెన్యూవల్ చేసుకోవాలని చెబుతున్నారు. అటు సర్టిఫికెట్ రెన్యూవల్ కాక, కొత్తగా దరఖాస్తు తీసుకోక, పింఛన్ రాకపోవడంతో ఆర్థికపరమైన ఇబ్బందులు పడుతున్నాడు. అధికారులు, ఎమ్మెల్యే స్పందించి తనకు పింఛన్ వచ్చేలా చేయాలని వేడుకుంటున్నాడు.

## న్యాయవాదిపై అక్రమ కేసు నమోదుపై నిరసన

**సూర్య వేములవాడ**



కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న నక్క దివాకర్ పై రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి పోలీస్ స్టేషన్ లో అక్రమ కేసు నమోదు చేయడాన్ని నిరసిస్తూ సోమవారం వేములవాడ కోర్టు విధులను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో న్యాయవాదులపై అక్రమ కేసుల నమోదు పరిపాటిగా మారిపోయిందని, కేసు నమోదు చేసే క్రమంలో విచారణ చేయాల్సిన పోలీసు అధికారులు విచారణ చేయకుండా ప్రాక్టీస్ న్యాయవాదిపై అక్రమ కేసు నమోదు చేయడం దారుణమని, వెంటనే అక్రమ కేసును తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. విచారణ లేకుండా న్యాయవాదిపై కేసు నమోదు చేయడం సరైందికాదని అన్నారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్, న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, విద్యాసాగర్ రావు, పొత్తూరి అనిల్ కుమార్, జంగం అంజయ్య, పిల్లి మధు, నాగుల సంపత్, పార్లపెల్లి అంజయ్య, గడ్డం సత్యనారాయణ రెడ్డి, పంపరి శంకరయ్య, గజ్జ మనోహర్, పారపెల్లి శ్రీనివాస్, బొజ్జ మహేందర్, రేగుల రాజు కుమార్, కటుకుబండ నర్సింగ రావు, మహేష్, రాజశేఖర్, మల్లేష్, శ్రీకాంత్, సుజాత, అన్నపూర్ణ తదితరులున్నారు.

# కాట్రపల్లిలో ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతం

సూర్య, హుజురాబాద్

హుజురాబాద్ మండలం కాట్రపల్లి గ్రామంలో జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతమైనట్లు జయన్న ఫౌండేషన్ చైర్మన్ గుడిపాటి జైపాల్ రెడ్డి తెలిపారు. కాట్రపల్లి గ్రామ పంచాయితీ ఆవరణలో సోమవారం హైదరాబాద్ కు చెందిన శంకర కంటి ఆసుపత్రి వైద్యులు శిబిరానికి వచ్చిన 480 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి కావలసిన మందులను అందజేశారు. వీరిలో 80 మందికి శస్త్ర చికిత్స అవసరం రావడంతో వారిని జయన్న ఫౌండేషన్ అధినేత జైపాల్ రెడ్డి, సింగాపూర్ మాజీ జెడ్పిటిసి గుడిపాటి సరితలు బస్సులో హైదరాబాద్ కు



ఆపరేషన్ కోసం తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... హుజురాబాద్ మండలంలో ఇప్పటి వరకు మూడు నేత్ర వైద్య శిబిరాలను నిర్వహించినట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఈ వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మండలంలో వృద్ధులు ఎవరు కూడా కంటి చూపు తక్కువ ఉండి బాధ పడేవారు ఉండకూడదని భావించి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. మండలంలోని ప్రతి ఒక్కరు తమకు తెలిసిన వృద్ధులను కంటి పరీక్షల కోసం మేము ఏర్పాటు చేసి వైద్య శిబిరాలకు పంపించాలని వారన్నారు. పరీక్షలు నిర్వహించి అవసరమైన వారందరిని హైదరాబాద్ శంకర కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచితంగా ఆపరేషన్ నిర్వహించి ఇంటికి పంపించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాట్రపల్లి మాజీ సర్పంచ్ కాసనగొట్టు నిరోషా, నాయకులు కిరణ్, ఇంద్రసేనారెడ్డి, శంకర కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ప్రజావాణి ప్రారంభం

సూర్య కరీంనగర్ ప్రతినిధి



దివ్యాంగుల కోసం ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం ప్రారంభించినట్లు ఇన్చార్జి జిల్లా సంక్షేమ అధికారి కే.సబితా కుమారి తెలిపారు. జిల్లా స్థాయి దివ్యాంగుల కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం ఒకటి నుండి రెండు గంటల వరకు దివ్యాంగులకు ప్రజావాణి నిర్వహిస్తామని అన్నారు. మొదటివారం 4 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. త్వరలోనే వీటిని పరిష్కరిస్తామని తెలిపారు. ఏవో సుధాకర్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.




## ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

సూర్య జమ్మికుంట

జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని జమ్మికుంట పట్టణంలో డాక్టర్ రాజేష్ కుమార్ డాక్టర్ మొలుగు చందన ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీని నిర్వహించారు . ఈ సందర్భంగా డాక్టర్ మొలుగు చందన మాట్లాడుతూ, ఎయిడ్స్ వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని, ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు అందరూ కృషి చేయాలనీ అన్నారు. హెచ్ ఐ వి వైరస్ మానవ శరీరంలో రోగనిరోధక శక్తిని తగ్గిస్తుంది అన్నారు. అసురక్షిత శృంగారం వలన, కలుషితమైన రక్తం ఎక్కించడం వల్ల, కలుషిత సిరంజిలు, సూదులు వాడటం వల్ల ఈ వైరస్ ఒకరి నుండి ఇంకొకరికి వ్యాపిస్తుంది అన్నారు. భారత దేశంలో 5 వ స్థానంలో మన తెలంగాణ రాష్ట్రం ఉంది అన్నారు. అన్ని పాఠశాలలో, జూనియర్ కళాశాలలో డిగ్రీ కళాశాలలో ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఎయిడ్స్ వ్యాధి గ్రాస్తులపై వివక్ష చూపరాధన్నారు. ఈ కార్యక్రమములో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్స్ అరుణ, సదానందం, రత్న కుమారి, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, అర్బన్ ఏఎన్ఎంలు అర్బన్ ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు

## ఆసత్య ప్రచారంతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ

### - బిజెపి

సూర్య, హుజురాబాద్



గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆసత్య ప్రచారాలు చేసి గద్దె ఎక్కిందని బిజెపి నాయకులు అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణానికి బిజెపి కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకోలేదని, ఎన్నో వాగ్దానాలు చేసి ప్రజలను మోసం చేసిందని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ చేసిన మోసాన్ని గ్రహించారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ కన్వీనర్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ పుప్పాల రఘు, జిల్లా కార్యదర్శి నరసింహ రాజు, కార్యదర్శి తూర్పాటి రాజు, కౌన్సిలర్లు వెంకట్ రెడ్డి, నాయకులు నల్ల సుమన్, అశోక్ రెడ్డి, ఆదిరెడ్డి, నరాల రాజశేఖర్ పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ ప్రభుత్వ భూములను పరిరక్షించాలి

సూర్య, హుజురాబాద్

హుజురాబాద్ ప్రాంతంలోని ఎస్సారెస్పీ ప్రభుత్వ భూములను కాపాడాలని ఇంజనీర్ ఇన్ చీఫ్ ఇరిగేషన్ కార్యాలయంలో ఈ.ఎన్.సి కి సోమవారం యువజన కాంగ్రెస్ నాయకులు టేకుల శ్రావణ్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ పట్టణ నడిబొడ్డున సైదాపూర్ రోడ్డులో గల ఎస్సారెస్పీ ప్రభుత్వ భూమిని కొంత మంది ఆక్రమించుకొని పలు నిర్మాణాలు చేపడుతున్నారని, ఎస్సారెస్పీ డివిజన్ (1) పరిధిలో గల ప్రభుత్వ భూమి ఎడమ, కుడి కాలువకు ఇరువైపులా భూములు కబ్జా చేసి యదేచ్ఛగా మున్సిపల్ కార్యాలయం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్నారని, ఇదంతా జరుగుతున్న మున్సిపల్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదని అన్నారు. ఈ విషయమై హుజురాబాద్ ఆర్డీఓ కు, అడిషనల్ కలెక్టర్ దృష్టి కి సైతం తీసుకువెళ్ళినట్టు ఆయన తెలిపారు. ఎస్సారెస్పీ ఎడమ, కుడి వైపుల కొన్ని ఎకరాలు ఆక్రమించుకున్నారని, అట్టి ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై తగు చర్యలు తీసుకొని అట్టి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంటే ప్రభుత్వ కార్యాలయాలకు, ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటుందని అన్నారు. ఈ విషయమై చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో న్యాయపోరాటం చేస్తానని ఆయన తెలిపారు.

## ఘనంగా ఎక్కటి రఘుపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

సూర్య, వీణవంక



వీణవంక మండలం వల్భాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, ఉన్నత శిఖరాలకు ఎదగాలని ప్రణవ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గంగాడి తిరుపతిరెడ్డి, సాహెబ్ హుస్సేన్, జగన్ రెడ్డి, వీణవంక మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం.

### - కాంగ్రెస్ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్

సూర్య జమ్మికుంట



అత్యంత మహిమ కలిగిన కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారం,మినీ కొమరవెల్లిగా పేరుగాంచిన దుబ్బ మల్లన్న ఆలయాన్ని దర్శించుకోవడం ఆనందంగా ఉందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సోమవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారంలో గల దుబ్బ మల్లన్న ఆలయంలో జరిగే పెద్దపట్నం కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు,నాయకులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని త్వరలోనే ఆలయ కమిటీలు నియమించి దేవాలయల అభివృద్ధికి మరింత తోడ్పాటును అందిస్తామని అన్నారు.ఇటీవల వేములవాడకు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన నిధులే ఇందుకు నిదర్శనమని అన్నారు.కాగా ఆలయంలో వేసిన పెద్దపట్నం అందరినీ ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీపతి రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు.

### - శ్రీపతి రెడ్డి మృతదేహం వద్ద ఘన నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు.

సూర్య చిగురుమామిడి



చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామానికి చెందిన తాజామాజీ వార్డు సభ్యుడు,బిఆర్ఎస్ నాయకుడు కూతురు శ్రీపతి రెడ్డి గుండెపోటుతో మృతి చెందగా వారి మృతదేహంపై బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి,వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి,పార్టీ మండల కార్యదర్శి మంకు శ్రీనివాస్ రెడ్డిలు పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భారత రాష్ట్ర సమితి నాయకులు తాజా మాజీ వార్డు సభ్యుడు కూతురు శ్రీపతి రెడ్డి గుండెపోటుతో మృతి చెందడం చాలా బాధాకరమని పార్టీ అభివృద్ధి కోసం గ్రామంలో ఎంతో పూజ చేశారని, వారి సేవలు మరువలేని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు, ఈ సందర్భంగా శ్రీపతి రెడ్డి మృతికి గల కారణాలను వారి కుటుంబ సభ్యులను తెలుసుకొని ఓదార్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల కో ఆప్షన్ నెంబర్ మక్బుల్ పాషా,బీసీ సెల్ మండల అధ్యక్షుడు హనుమన్ల సత్యనారాయణ, మాజీమండల అధ్యక్షుడు రామోజు కృష్ణమాచారి,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బోయిని మనోజ్,గ్రామ శాఖ అధ్యక్షుడు పిల్లి వేణు,నాయకులు కూతురు శరబందన్ రెడ్డి,దొనపాటి కృష్ణారెడ్డి,కూతురు రాజిరెడ్డి,తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా అయ్యప్ప మహా పడిపూజ

సూర్య - మానకొండూర్



స్వామి యే శరణం అయ్యప్పా.. శరణం శరణం అయ్యప్పా.. స్వామి శరణం అయ్యప్పా' అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో పచ్చునూరు మార్మోగిందీ.మానకొండూరు మండలం పచ్చునూరు గ్రామంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ముత్తునూరి కొమురయ్య ఆధ్వర్యంలో గురువారం మహా పడిపూజ మహోత్సవమును అంగరంగ వైభవంగా కుసుమ ప్రదీప్ తంత్రి నేతృత్వంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. 18 మెట్లను ఏర్పాటుచేసి 18 జ్యోతులను వెలిగించారు. స్వామి శరణం అయ్యప్ప, శరణం శరణం అయ్యప్ప, అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో మార్మోగింది. ఈ మహా పడిపూజ మహోత్సవానికి సుమారు 200 మంది అయ్యప్ప స్వాములు కన్నెస్వాములతో పాటు భక్తులు ,పాల్గొని అయ్యప్ప నామస్మరణ, భజన పాటలు, భక్తి గీతాలు ఆలపించారు.కన్నె స్వాములు నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు గోపు కేశవరెడ్డి, పిన్నింటి కేశవరెడ్డి, కంది రాజిరెడ్డి, కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కన్నె స్వామి దాసారం బాబు భక్తులు పాల్గొన్నారు..

## కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ - బిజెపి మానకొండూరులో బైక్ ర్యాలీ

సూర్య - మానకొండూర్ :



కాంగ్రెస్ 06 గ్యారంటీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం గట్టుదుద్దనపల్లి, చెంజర్ల, మానకొండూర్ లో బిజెపి శ్రేణులు బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కి 12 నెలలు గడుస్తున్నా ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని ఇప్పుడు సంబరాలు ఎలా చేసుకుంటుందని ప్రశ్నించారు.అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి ప్రజల నడ్డి విరుస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఎద్దేవ చేశారు. ప్రజలను 06 గ్యారెంటీలు, 66 మోసాలతో మోసం చేసిందన్నారు. వెంటనే ఆరు గ్యారంటీలను అమలు చేయకపోతే రానున్న రోజుల్లో బిజెపి తరపున మరిన్ని ఉద్యమాలు చేస్తామని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధులు అలివేలు సమ్మిరెడ్డి, బొంతల కళ్యాణ్ చంద్ర, బీజేపీ ఓబీసీ మోర్చ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అప్పని తిరుపతి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, కిసాన్ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షుడు ఏలేటి చంద్రారెడ్డి, మానకొండూర్ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్, మండల ప్రధాన కార్యదర్శి కత్తి ప్రభాకర్ గౌడ్,నాయకులు కోట శ్రావణ్ రెడ్డి, రమేష్ పటేల్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.